
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం | 23 అక్టోబర్ 2023 | www.navatelangana.com

## నారాయణఖేడ్‌లో 16సార్లు ఎన్నికలు




- ఒక ఉప ఎన్నిక
- 10సార్లు కాంగ్రెస్కే ప్రజల మద్దతు
- 2సార్లు మహారెడ్డి భూపాల్ రెడి 50 వేల పైచిలుకు మెజారిటీతో గెలుపు

**నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్**
నారాయణఖేడ్ నియోజకవర్గం అంటేనే కాంగ్రెస్‌కు కంచుకోట. కాంగ్రెస్ ఎమ్మెల్యే పట్లోళ్ల కృష్ణారెడ్డి అకాల మరణంతో 2016 ఉప ఎన్నిక నిర్వహించడం జరిగింది. ఈ ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి మహారెడ్డి భూపాల్ రెడ్డి 53 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2018 సాధారణ ఎన్నికల్లో మళ్లీ టీఆర్ఎస్ అభ్యర్థి మహా రెడ్డి భూపాల్ రెడ్డిని 58 వేల ఓట్ల మెజార్టీతో రెండోసారి కాంగ్రెస్ కంచుకోటను బద్దలు కొట్టాడు. ప్రస్తుతం 2023 సాధారణ ఎన్నికలు జోరందుకున్నాయి. టీఆర్ఎస్ అభ్యర్థి మహా రెడ్డి భూపాల్ రెడ్డి ప్రచారంలో దూసుకెళ్తన్నారు. నారాయణఖేడ్‌కు కంచుకోటైన కాంగ్రెస్ అభ్యర్థిని ప్రకటించకపోవడంతో కాంగ్రెస్ కార్యకర్తలు అయోమయంలో ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిని ప్రకటించి ఉంటే ఇప్పటికీ హెూరాహెూరీ ప్రచారం కొనసాగేది. బీఆర్ఎస్ అభ్యర్థి ఏకతాటిగా మళ్లీ మూడోసారి గెలుపు కొరకు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సారి కూడా అత్యధిక మెజారిటీతో గెలుపొందడం కోసం వ్యూహాలు ఎత్తుగడలు భూపాల్ రెడ్డి వేస్తున్నారు.

**కాంగ్రెస్ కంచుకోట**

16 సార్లు ఎన్నికలు జరిగితే... 10 సార్లు కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతు లభించింది. నారాయణఖేడ్ మొట్టమొదటిసారిగా ఎన్నిక 1952లో జరిగింది. 1952, 1957లో అప్పారావు షేట్కార్ గెలుపొందారు. 1967, 1978, 1985 శివరావు షెట్కార్ గెలుపొందారు. 1989, 1999, 2009, 2004 పట్లోళ్ల కృష్ణారెడ్డి గెలుపొందారు. నారాయణఖేడ్ నియోజక వర్గం ఏర్పడిన నుంచి ఇద్దరు స్వతంత్రులు గెలుపొందారు. 1962లో దేశ్ పాండే స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. 1972లో స్వతంత్ర అభ్యర్థి మహా రెడ్డి వెంకట్ రెడ్డి గెలుపొందారు.. మహా రెడ్డి వెంకట్ రెడ్డి టీడీపీ నుంచి 1983లో గెలుపొందారు వెంకట్ రెడ్డి తనయుడు మహా రెడ్డి విజయపాల్ రెడ్డి 1994లో టిడిపి నుంచి గెలుపొందారు.. టీఆర్ఎస్ నుంచి మహా రెడ్డి భూపాల్ రెడ్డి వెంకట్ రెడ్డి తనయుడు 2016 ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందారు. 2018 సాధారణ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందారు. 2023 ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెల్పొందాలని వ్యూహం ఎత్తుగడలు వేస్తున్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గం వరుస విజయంతో ముందుకు వెళ్తారా? లేదా? ఎవరికి తీర్పు ఇస్తారు డిసెంబర్ 3న తేలుతుంది.

నియోజకవర్గంలో ప్రస్తుతం ఎన్నికల వేడి రాజుకుంటోంది. ఎటు చూసినా ఎన్నికల వాతావరణం కనిపిస్తోంది. ఏ నలుగురు కలిసినా ఎన్నికల గురించి చర్చించుకుంటున్నారు. ఓటింగ్ రోజు నాటికి పరిస్థితులు ఎలా ఉంటాయో చూడాలిమరి.

## ముగిసిన ఎన్‌సీసీ స్పెషల్ నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్

- 10 రోజులుగా గజ్వేల్ ఎడ్యుకేషన్ హబ్‌లో నిర్వహణ
- ముగింపు కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర ఎన్‌సీసీ డిప్యూటీ డైరెక్టర్ వియం.యం.రెడ్డి



**నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్:** గత పది రోజులుగా గజ్వేల్ ఎడ్యుకేషనల్ బాయ్ సభ్యులు యన్ సీ సీ స్పెషల్ నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపు నిర్వహించారు. ఆదివారం ఈ క్యాంపు కార్యక్రమాన్ని క్యాంప్ ఎన్‌సీసీ ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ భవాని ఆధ్వర్యంలో ముగించారు. ఈ ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర ఎన్‌సీసీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎయిర్ కమాడోర్ వియం.యం.రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎన్‌సీసీ వలన కాడెట్‌లలో ఆత్మ విశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంచుతుందన్నారు. ఇలాంటి జాతీయ శిబిరాల్లో పాల్గొని విభిన్న ప్రదేశాలని సందర్శించడం విభిన్న ప్రాంతాల, సంస్కృతి గల వారితో కలవడం ఒక మంచి అవకాశమన్నారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన గజ్వేల్ పట్టణ మున్సిపల్ కమిషనర్ విద్యాధర్‌కి జ్ఞాపికను అందజేయడంతో పాటు వారితో పాటుగా మధ్యాహ్న విందులో పాల్గొన్నారు. క్యాంపులో ప్రతీ రోజు 24 గంటల పాటు సేవలందించిన గజ్వేల్ హాస్పిటల్ సిబ్బంది విజయేంద్ర రెడ్డి, వాసు, ఐశ్వర్య, గౌతమిల సేవలను కొనియాడి వారికి జ్ఞాపికాలను అందజేశారు. అనంతరం గ్రూప్ డాన్స్, గ్రూప్ సాంగ్ లలో గెలుపొందిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పంజాబ్, కర్నాటక గోవా, మహారాష్ట్ర, కేరళ డైరెక్టరేట్ల కాడెట్లచే సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ముగింపు కార్యక్రమంలో చివరి భాగంగా క్యాంపు కమాండంట్ కల్నల్ సునీల్ అబ్రహం ఈ జాతీయ శిబిర నిర్వహణకు వివిధ రకాలుగా అందరూ అధికారులు సహకరించారన్నారు. జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సీపీ శ్వేతా, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫసర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వెల్ఫేర్ అధికారులకి, గజ్వేల్ ఏసీపీ మడత రమేష్, మున్సిపల్ కమిషనర్ విద్యాధర్, గజ్వేల్ ఏరియా ఆసుపత్రి బృందానికి, హబ్ లోని బీసీ, యస్‌సీ అధికారులకి ముఖ్యంగా నిర్విరామంగా క్యాంపు కార్యకలాపాలను ప్రజలకు చెరవెస్తున్న ప్రింట్, మీడియా మిత్రులందరికి కృతజ్ఞతలు తెలిపారు.

# రాచరికం గుప్పిట్లో పేదల బతుకులు

- ప్రభుత్వాలు మారినా.. మారని స్థితిగతులు
- జీవన పోరాటంలో యుద్ధం చేస్తున్న సామాన్యులు
- ఉచిత పథకాలతో మభ్యపెడుతున్న పాలకులు
- ఎన్నికల అస్త్రానికి పదును పెట్టడంలో విఫలమవుతున్న ఓటర్లు

**నవతెలంగాణ - మెదక్**
ఏడు దశాబ్దాల స్వతంత్ర భారతంలో ప్రభుత్వాలు మారినా.. పాలకులు మారినా సామాన్యుల జీవన స్థితిగతులు మాత్రం మారడం లేదు. కాలగమనంలో మారుతున్న క్యాలెండర్లను చూస్తూ జీవన పోరాటంలో యుద్ధం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో పేదల సమస్యలను పరిష్కరిస్తామని ప్రగల్భాలు పలికే రాజకీయ నాయకులు అధికారంలోకి వచ్చాక పట్టించుకున్న దాఖలాలు లేవు. ఉచిత పథకాలతో ఓటర్లను మభ్యపెడుతూ స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు పూనుకుంటున్నారు. ఐదేళ్లకోసారి ప్రభుత్వాలను, పాలకులను శాసించే, బుద్ధి చెప్పే ఓటు అనే వజ్రాయుధాన్ని పదను పెట్టడంలో ఓటర్లు విఫలమవుతుండటంతో పేదల బతుకులు రాచరికపు గుప్పిట్లో నలిగిపోతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**బుక్కెడు బువ్వ కోసం యుద్ధమే చేస్తుంద్రు**
రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద, మధ్య తరగతి కుటుంబీకులు ప్రతీ రోజు బుక్కెడు బువ్వ కోసం జీవితంతో యుద్ధం చేస్తున్నారు. చమటోడ్చి కష్టపడినా జానెడు పొట్ట నిండని దయనీయ స్థితిలో ఎంతో మంది అభాగ్యులు కాలం వెళ్లదీస్తున్నారు. రాజకీయ పార్టీలు అధికారం చేజిక్కించుకునేందుకు బూటకపు హామీలతో ఓటర్లను నయవంచన చేస్తున్నారు తప్ప సమాజంలో సామాన్యుడు బతికేందుకు అవసరమైన వాటి పై దృష్టి సారించడం లేదని వాదనలు వినిపిస్తున్నాయి. మెరుగైన విద్య, వైద్యం ఇప్పటికీ పేదల ధరికి చేరిన పరిస్థితులు లేవు. పేదరికాన్ని నిర్మూలించి పేదల బతుకుల్లో వెలుగులు నింపుతామని ఎన్నికల్లో వాగ్దానాలు చేస్తున్న రాజకీయ నాయకులు పదవిలోకి వచ్చాక ఇచ్చిన హామీలను మర్చిపోతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల చేత ఓట్లు వేయించుకొని ఎమ్మెల్యేగా, ఎంపీగా గెలిచి ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసి తరతరాలు బతికెంత వందలు, వేల కోట్ల ఆస్తులను కూడబెట్టుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. నిత్యావసర సరుకులు, వస్తువులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు ఆకాశాన్ని తాకుతుండగా సామాన్యుల బతుకులు మాత్రం రాజకీయ పార్టీల జెండాలు, నాయకుల చెప్పుల వద్దే చాకిరీ చేస్తున్నాయి. బిజెపి, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల అసమర్థ పాలన ప్రజలకు శాపంగా మారిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సీపీఐ(ఎం) వంటి కమ్యునిస్టు పార్టీలు, ప్రజా సంఘాలు ప్రజా సమస్యల పై పోరాటం చేస్తుండగా,



అధికారం పార్టీల పై ప్రతిపక్షాలు గళం విప్పిన పరిస్తులు లేవనే అసంతృప్తి ప్రజల్లో నెలకొంది.

**ఓటు వినియోగంలో అవగాహన శూన్యం**
భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవడంలో ఓటర్లు విఫలమవుతున్నారని సామాజిక వేత్తలు అభిప్రాయ పడుతున్నారు. అధికారులు ఓటర్లకు అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమవుతున్నారనే ఆరోపణలున్నాయి. ప్రజాస్వామ్యానికి పునాదిగా నిలిచి, పరిపాల విధానానికి ఆయుధం లాంటి ఓటును రాజకీయాల నాయకులు ఇచ్చే నోట్లకు, ప్రలోభాలకు తాకట్టుపెట్టి ఐదేళ్ల బానిసలుగా మారుతున్నారు. అవినీతి పాలకులకు, అసమర్థ ప్రభుత్వాలకు ఓటు అనే ఆయుధంతో చరమగీతం పాడే సత్తా ఒక్క ఓటుకే ఉందనే విషయాన్ని గ్రహించాలి. ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్నా, బతుకులు మరాలన్నా ఓటర్లు చైతన్యం కావాల్సిన అవసరం ఉందని చెపుతున్నారు. సమర్థవంతమైన నాయకులను, అభివృద్ధికి పాటుపడే ప్రభుత్వాలను ఎన్నుకునే బాధ్యత ఓటర్ల పైనే ఉంది. ప్రభుత్వాల ఏర్పాటు, అభ్యర్థుల గెలుపోటములు విద్యావంతులైన యువత, మహిళల పైనే ఎక్కువగా ఆధారపడి ఉందని ప్రజా సంఘాల నాయకులు స్పష్టం చేస్తున్నారు.

**మెదక్ జిల్లాలో ప్రత్యక్షంగా కనిపిస్తున్న కొన్ని యదార్థ ఘటనలు**
మెదక్ పట్టణానికి చెందిన ఓ కుటుంబం కటిక పేదరికంతో పూట గడవని పరిస్థితిలో



బాధపడుతూ మూడు రోజులు ఆహారం లేక అల్లాడిపోయారు. సహాయం చేసే చేతులు లేకపోవడంతో దిక్కు తోచని స్థితిలో మెదక్ - చేగుంట ప్రధాన రహదారిలో నడుచుకుంటూ వెళ్లారు. మూడు రోజులుగా ఆహారం లేకపోవడంతో నడిచే సత్తువ లేక నీరసించి భార్య ఒకదగ్గర, భర్త ఒక దగ్గర, ఇద్దరు పిల్లలు ఒక్కో చోట రోడ్డు పక్కనే కుప్పకూలిపోయారు. ఈ హృదయవిదారక సంఘటన చూసిన స్థానికులు 108 కు సమాచారం ఇచ్చి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తల్లి, తండ్రి, ఇద్దరు పిల్లలకు మూడు రోజులుగా ఆహారం లేకపోవడం వల్లనే నీరసంతో పడిపోయారని వైద్యులు నిర్ధారించి మూడు రోజుల పాటు చికిత్స అందించారు. పాలకులు, ప్రభుత్వాలు, సభ్య సమాజం తలదించుకునే ఇలాంటి ఘటనలు నిత్యం ఎన్నో జరుగుతున్నాయి.

పిల్లల కడుపు నింపేందుకు పల్లెను వదిలి మెదక్ పట్టణంలోని అడ్డ మీదకు కూలీ కోసం వచ్చే మహిళలు పని దొరక్క పోతదా అని పొద్దుగూకే దాకా ఎదురు చూసినా చిల్లి గవ్వ చేతిలో పడని సందర్భాలు కోకొల్లలుగా ఉన్నాయి. అర్ధాకలితో పిల్లల కడుపు మాడ్చలేక కన్నీళ్లను దిగమింగి కొందరు మాతృమూర్తులు రూ. 100, 200 ల కోసం ఓళ్లు అమ్ముకుంటున్న దయనీయ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పాపం ప్రజా ప్రతినిధులదా.. వారిని ఎన్నుకున్న ఓటర్లదా అనే ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉంది.

మెదక్ పట్టణంలోని ప్రభుత్వ స్థలంలో నిరుపేదలు



వేసుకున్న గుడిసెలను అధికారులు నేలమట్టం చేయడంతో నిరాశ్రయులయ్యారు. అదే ప్రాంతంలో చిమ్మ చీకట్లో బిక్కు బిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు.

కాలం మారుతున్నా రోడ్ల మీద అడుక్కునే అభాగ్యుల సంఖ్య తగ్గడం లేదు. మెదక్ మండలానికి చెందిన ఓ వృద్ధ దంపతులకు అందరూ ఉన్న అడుకున్నే వారిగా మారారు. లేవలేని స్థితిలో ఉన్న తన భర్తను నాలుగు చక్రాల చిన్న తోపుడు బండి పై కూర్చోబెట్టి తిప్పుతూ పూట గడుచెందుకు సిగ్గు విడిచి అడుక్కుని చివరి క్షణం వరకు బతుకు పోరులో ఓ యుద్ధం చేశారు.

**ఓటు బ్యాంకుగా..**



పాలకులు తమ వ్యక్తిగత స్వార్ధ ప్రయోజనాల కోసం ప్రజలను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారు. పాలకులు, ప్రభుత్వాలు మరుతున్నా సామాజిక అభివృద్ధి జరుగడం లేదు. ధనికులు, సంపన్నులు ఉండే ప్రాంతాలే అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్నాయి తప్ప పేదలు ఉండే ప్రాంతాల్లో ఎలాంటి అభివృద్ధి జరుగడం లేదు. మెరుగైన విద్య వైద్యం ప్రజలకు అందుబాటులో ఉన్నప్పుడే నిజమైన అభివృద్ధి జరిగినట్లు. ఈ విషయంలో ఓటర్లు చైతన్యం కానంత వరకు పాలకులు ప్రజలను మోసం చేస్తూనే ఉంటారు. సమర్థులను గుర్తించి ఓటును సద్వినియోగం చేసుకున్నప్పుడే అభివృద్ధి చెందుతాయి.

- ఏ.మల్లేశం, సీపీ(ఐ)ఎం మెదక్ జిల్లా కార్యదర్శి

## బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



**నవతెలంగాణ-గుమ్మడిదల**
బీఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డిని మూడోసారి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని మండల ప్రజా ప్రతినిధులు నవరత్నాల మేనిఫెస్టోతో మంబాపూర్ గ్రామంలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్ పాలకవర్గం సభ్యులతో కలిసి ప్రస్తుతం పని చేసిన అభివద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మూడోసారి గూడెం మహిపాల్ రెడ్డిని గెలిపించి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కుమార్ గౌడ్, నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, సద్ది విజయభాస్కర్ రెడ్డి, చిదు పద్మ కొండల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మహమ్మద్ హుస్సేన్, స్థానిక గ్రామ కమిటీ అధ్యక్షులు చాకలి ప్రకాష్, రాజు, శ్రీనివాస్, వీరయ్య, సతీష్, భాస్కర్, శివకుమార్, రాజయ్య, రాజు, శేఖర్, గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ వస్తేనే మరిన్ని సంక్షేమ పథకాలు



**నవతెలంగాణ-న్యాల్‌కల్:** బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో వస్తేనే పేదలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందుబాటులోకి వస్తాయని ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివకుమార్ అన్నారు. మండంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాణిక్‌రావుతో కలిసి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మరోమారు బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తేనే మరిన్ని సంక్షేమ పథకాలకు పేదలకు అందుబాటులోకి వస్తాయన్నారు. కాబట్టి మరోమారు ప్రజలు బీఆర్ఎస్‌కే పట్టం గట్టాలన్నారు. ముందుగా ములకలపాడు గ్రామానికి చెందిన పలువురు వారి సమక్షంలో బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. అనంతరం చీకుర్తి, అమీరాబాద్, కాకి జన్వాడ, ముర్తుజాపూర్, చాల్కి, రాఘవపూర్ ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో కలిసి మాణిక్‌రావు ఇంటింటి ప్రచారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీజేపీ, కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు నమ్మొద్దన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రవీందర్, నాయకులు భాస్కర్, నరసింహారెడ్డి, హద్నూర్ రాజ్ కుమార్, ప్రవీణ్, పాండురంగ రావు పాటిల్, గుంజేటి చంద్రప్ప, బసవరాజ్, నిరంజన్ రెడ్డి, సర్పంచులు సరోజిని భూమారెడ్డి, జనార్దన్‌రెడ్డి, రామకష్టారెడ్డి, సుధాకర్ రెడ్డి, మహ్మద్ అలీ తదితరులు కార్యకర్తలు ఉన్నారు.

## బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లోకి..



**నవతెలంగాణ-సదాశివపేట:** మండలంలోని సూరారం గ్రామంలో వివిధ పార్టీల నాయకులు మరియు కార్యకర్తలు సుమారు 200 మంది చింతా ప్రభాకర్ సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే వెల్టూరు గ్రామంలో సుమారు 400 మంది మైనారిటీ, కాంగ్రెస్ కార్యకర్తలు సైతం బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ముందుచూపు, వారి పథకాలు, అభివద్ధిని ఏలా చేయాలో కేసీఆర్‌కు తెలిసినంత ఏ పార్టీ నాయకులకు తెలియదన్నారు. అందువల్లనే తాము బీఆర్ఎస్‌లో చేరుతున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు లక్ష్మారెడ్డి, అరిఫోద్దీన్, సలావొద్దీన్, ఎంపీపీ తొంట యాదమ్మ కిష్టయ్య, సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్లు గడ్డమీద సత్యనా రాయణ, సుదర్శన్, మాణిక్, కాంగ్రెస్ పార్టీ నుంచి చేరిన వారు అన్వరుద్దీన్, సమీయొద్దీన్, మైనార్టీ మండల అధ్యక్షులు నిజాముద్దీన్, సురేష్, చోటు మియా, తుంట రాజు, పాషామియా, ప్రేమానందం, విట్టల్ రెడ్డి, దశరథ్, రవీందర్, ఇతర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## విజయదశమి శుభాకాంక్షలు

సంగారెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్



**నవతెలంగాణ-సంగారెడ్డి**
విజయదశమి పండగను పురస్కరించుకొని సంగారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ ప్రజలకు హదయపూర్వక శుభాకాంక్షలు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు సుఖసంతోషాలతో దసరా పండుగను జరుపుకోవాలన్నారు. అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని దుర్గమాతని వేడుకుంటున్నానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## టీఎన్జీవో సంగారెడ్డి జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**నవతెలంగాణ-సంగారెడ్డి**



సంగారెడ్డిలోని టీఎన్జీ భవన్‌లో ఆదివారం ఎం.నర్సింలు అధ్యక్షతన టీఎన్జీవో సంగారెడ్డి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా వి.సిద్ధిరాములు వ్యవహరించారు. టీఎన్జీవో సంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా ఎం.డి.జావేద్ అలీ, సెక్రటరీగా వి రవి, అసోసియేట్ అధ్యక్షునిగా కే శ్రీకాంత్‌ను, కోశాధికారిగా జి శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్‌గా డి.భాస్కర్, సిహెచ్ శ్రీనివాస్, కొండల్, సుధామణి, జాయింట్ సెక్రటరీగా ఎండి షకిల్, వెంకటేశం,చాంద్ పాషా మరియు సుధారాణి, ఆఫీస్ సెక్రటరీగా వేణుమాధవ్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బాలకృష్ణ, పబ్లిసిటీ సెక్రటరీగా ఎన్ మాణిక్యం, కార్యవర్గ సభ్యులుగా హరి ప్రసాద్, సాయికుమార్, బాలమణిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు యండి. జావీద్ అలీ, సెక్రటరీ వి.రవి మాట్లాడుతూ తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్క ఉద్యోగికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కేంద్ర సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు రాజేందర్, టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీష్‌కి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి గౌస్ మొయినద్దున్ సెక్రటరీ వెంకట్ రెడ్డి కార్యవర్గ సభ్యులు ఎస్ శ్రీనివాస్ పాల్గొన్నారు. సంగారెడ్డి పట్టణ టీఎన్జీవో అధ్యక్షునిగా శివరాజ్, సెక్రెటరీగా యాదవ రెడ్డిని ఎన్నుకున్నారు.

# పోయిరా.. బతుకమ్మ






**నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్**
ప్రకృతి పండుగ సద్దుల బతుకమ్మని, పూలనే దేవునిగా కొలిచి తీరొక్క పూలతో బతుకమ్మగా పేర్చి ఆడబిడ్డలు జరుపుకునే పండుగ వేడుకలను ఆడపడుచులు సంతోషంగా ఆడుకోవాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ సమితమ్మ దంపతులు అన్నారు. ఆదివారం హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ, విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాడిపంటలు, పిల్లాజెల్లా సల్లగా చూసి సకలసౌభాగ్యాలను ఇవ్వాలని కోరుకున్నానన్నారు. దేవీ నవరాత్రుల సందర్భంగా దుర్గమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందరూ పాడిపంటలతో, సుఖ సంతోషాలతో, అష్టాఐశ్వర్యాలతో, భోగభాగ్యాలతో, సౌభాగ్యంగా ఉండాలని, ప్రతి ఒక్కరికి కోరుకున్న పనులన్నీ జరిగి విజయాలు వరించి అందరూ అభివృద్ధి చెందాలని కోరుకున్నట్లు తెలిపారు.

**నవతెలంగాణ-నంగునూరు:** తెలంగాణ ప్రజలు ఎంతో వైభవంగా నిర్వహించుకొనే బతుకమ్మ సంబురాల్లో చివరి రోజైన ఆదివారం నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం తీరొక్క పూలు తెచ్చి బతుకమ్మ, గౌరమ్మను పేర్చారు. గౌరమ్మకు సద్దులను నైవేద్యంగా పెట్టి పూజలు నిర్వహించారు. సాయంత్రం ప్రధాన కూడళ్లలో బతుకమ్మలు పెట్టి ఆటపాటలతో మహిళలు సందడి చేశారు. చిన్నలు నుండి పెద్దల వరకు బతుకమ్మ పాటలు పాడుతూ సంబరాలు చేసుకున్నారు. అనంతరం చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేసి, ప్రసాదాలు అందజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-మిరుదొడ్డి:** మండల వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. పండుగను పురస్కరించుకొని మహిళలు భక్తిశ్రద్ధలతో తీరొక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి ఆటలు ఆడారు. సిద్దిపేట జిల్లా వర్గల్, మిరుదొడ్డి మండలంలోని పలు గ్రామాల్లో మహిళలు నూతన వస్త్రాలు ధరించి వాడవాడల్లో బతుకమ్మ ఆటపాటలతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. చిన్న పెద్ద అనే తేడా లేకుండా బతుకమ్మ ఆటలు ఆడుతూ సంతోషాన్ని పంచుకున్నారు. బతుకమ్మ ఆటలు ఆడిన అనంతరం మహిళలు చెరువులలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా గ్రామాల్లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**నవతెలంగాణ-గుమ్మడిదల :** మండలంలోని అన్ని గ్రామాల్లో బతుకమ్మ సంబురాలను ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ఆయా గ్రామాల పాలకవర్గం ఘనంగా ఏర్పాట్లు చేశారు. 'బంగారు బతుకమ్మ పోయిరావమ్మా.. మళ్లొచ్చే యేటా తిరిగి రావమ్మా' అంటూ ఆటాపాటలతో ఉత్సాహంగా జరిపారు.

**మునిపల్లి :** మండలంలోని మక్తక్యాసారంలో ఆదివారం బతుకమ్మ సంబరాలను ఘనంగా జరిపారు. రకరకాల




పువ్వులతో మహిళలు బతుకమ్మలను అందంగా అలంకరించి గ్రామ పురవీధుల్లో పేర్చి ఆటపాటలతో సంబురంగా గడిపారు. సంప్రదాయ నత్యాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లేశం, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-సదాశివపేట:** స్థానిక సీపీఐ కార్యాలయం ఎదుట సద్దుల బతుకమ్మను మహిళలు కోలాటం ఆడుతూ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ పట్టణ కార్యదర్శి పి.వినోద మాట్లాడుతూ.. తరతరాల నుంచి సాంప్రదాయబద్ధంగా వస్తున్న బతుకమ్మ పండుగను మహిళలంతా కలిసికట్టుగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ పండుగకు మరింత ఎక్కువ నిధులు కేటాయించి ప్రతీ ఊరు వాడల బతుకమ్మ సంబరాలు చేసుకునేలా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ముస్తఫా, సాదిక్ అలీ, బీకేఎంయూ మండల కార్యదర్శి ముంగి రమేష్, పూలమ్మ, రాజమ్మ, తుమ్మపూడి బుజ్జమ్మ, లక్ష్మీ, దేవి బాయ్, బాలమణి, రిహానబేగం, రాధా తదితరులు పాల్గొన్నారు.




## దేవీ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే




**నవతెలంగాణ-ఐడిఏబొల్లారం**

బొల్లారం మున్సిపాల్టీలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పూరి జగన్నాథ్, పోచమ్మ బస్తీల లోని దుర్గమాత గుడిలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గమాత ఆలయ చైర్మెన్ వి.చంద్రారెడ్డి, వి.హనుమంత్‌రెడ్డి, కౌన్సిలర్లు చంద్రయ్య, స్థానిక నాయకులు దిననాథ్, రాజారామ్, శ్రీమన్నా రాయణ, జెజె సింగ్, మా అంబి మహిళా సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి తలెల్మా మాజీ సర్పంచ్



**నవతెలంగాణ-జోగిపేట**

అందోల్ మండలంలోని తలెల్మా మాజీ సర్పంచ్, మండల బీఆర్ఎస్ నాయకులు మాణిక్యం గౌడ్ తన అనుచరులతో కలిసి మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు పార్టీ కండువా కప్పి రాజనర్సింహా సాదరంగా ఆహ్వానించారు. అందోల్‌లో కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలని సూచించారు.

## జోగిపేట యువకుడికి డాక్టరేట్



**నవతెలంగాణ-జోగిపేట**

జోగిపేట పట్టణానికి చెందిన రంగ సాయికృష్ణకు డాక్టరేట్ లభించింది. తెలుగు సాహిత్యంలో 'శ్రీశ్రీ, సినారె..చిత్రపాటల్లో సామాజిక దృక్పథం' అన్న అంశంపై డా. అజ్మీరా సిల్మానాయక్ పర్యవేక్షణలో సాయికృష్ణ పరిశోధన చేశారు. ఈ పరిశోధన విజయవంతంగా ముగిసినందుకు, డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఓరియంటల్ లాంగ్వేజెస్, తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ పూర్తి చేసినందుకుగానూ తెలుగుశాఖ ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను పట్టాను ప్రదానం చేసింది. సాయికృష్ణ ప్రస్తుతం ఆగఖాన్ అకాడమి అంతర్జాతీయ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా, ఐఏవైపి కోఆర్డినేటర్‌గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టరేట్ రావడం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. డాక్టరేట్ రావడంతో జోగిపేట ప్రజలు, బంధుమిత్రులు ఆయనకు అభినందనలు తెలిపారు.

## నారాయణఖేడ్ బీజేపీ అభ్యర్థిగా సంగప్ప



**నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్**

నారాయణఖేడ్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా జెనవాడే సంగప్ప బరిలోకి దిగనున్నారు. ఈ మేరకు ఆయన పేరును బీజేపీ అధిష్టానం ఫైనల్ చేసి.. ఆదివారం అధికారికంగా ప్రకటించింది. తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష, ఆవశ్యకతను గల్లి నుంచి పల్లె, పట్నం దాకా తీసుకెళ్లడంతో సంగప్ప ఎంతో కృషి చేశారు. దశాబ్దాలుగా మీడియా ద్వారా ఎన్నో ప్రజా సమస్యలపై పోరాటం చేశారు. 2021లో ఆయన బీజేపీలో చేరగా.. పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా అధిష్టానం నియమించింది. అధికార ప్రతినిధిగా ప్రతిపక్ష పార్టీ బీజేపీ గొంతును గట్టిగా వినిపించడంలో సక్సెస్ అయ్యారు. బీజేపీ పూర్వ అధ్యక్షుడు బండి సంజయ్ నిర్వహించిన ప్రజాసంగ్రామ యాత్రలో సంగప్ప కీలక బాధ్యతను నిర్వహించారు.

## పోలీస్ కార్యాలయంలో ఆయుధ, వాహన పూజ


- హాజరైన ఎస్పీ రూపేష,
- అదనపు ఎస్పీ అశోక్



**నవతెలంగాణ-సంగారెడ్డి**

దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించు కొని ఆదివారం జిల్లా సాయుధ పోలీస్ కార్యాల యంలో ఆయుధ, వాహన పూజలను నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపీఎస్, అదనపు ఎస్పీ డా.పి.అశోక్ హాజరయ్యారు. శాంతి భద్రతల పరిరక్షణలో, రానున్న సాధారణ ఎన్నికలు శాంతి యుత వాతా వరణంలో నిర్వహించడంలో జిల్లా పోలీసులు సఫలీకృతం అవ్వాలని, దుర్గా మాత కరుణ కటాక్షాలు జిల్లా పోలీసులకు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తూ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ జనార్ధన్, సంగారెడ్డి డీఎస్పీ రమేష్ కుమార్, ఆర్ఐలు రాజశేఖర్ రెడ్డి, రామరావ్, హన్మిరెడ్డి, చంద్రయ్య ఇన్‌స్పెక్టర్ కొండాపూర్, ఆర్ఎస్సై మహేశ్వర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## దసరా శుభాకాంక్షలు



**నవతెలంగాణ-సంగారెడ్డి**

దసరా పండగను పురస్కరించుకుని కలెక్టర్ డాక్టర్ శరత్ జిల్లా ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జగజ్జనని మాతా దుర్గా దేవి కృపతో అందరూ ఆయు రారోగ్యాలతో, సిరి సంపదలతో ఆనంద ంగా ఉండాలని కోరుకు న్నారు. ఈ విజయ దశమి అందరికీ విజయాలు చేకూర్చాలని ఆకాంక్షించారు. అందరూ శాంతియుతంగా ఆనందో త్సాహాల మధ్య దసరా పండుగను జరుపు కోవాలన్నారు. నవంబర్ 30న జరగనున్న రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.



## ఘనంగా బతుకమ్మ సంబురాలు

**నవతెలంగాణ-పుల్కల్**

ఉమ్మడి మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు తీరొక్క పూలలతో బతుకమ్మలను అందంగా ముస్తాబు చేసి.. సాయంత్రం వేళ వీధుల్లో ఒక దగ్గర పేర్చి కోలాటాలు ఆడారు. బతుకమ్మ పాటలతో ఆడిపాడారు. అనంతరం 'పోయిరా బతుకమ్మ పోయిరావమ్మా' అంటూ పాటలు పాడుతూ బతుకమ్మలను చెరువుల్లో వదిలారు. కాగా చెరువల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఆయా గ్రామాల సర్పంచులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



## ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

**నవతెలంగాణ-జోగిపేట**

ఆందోల్ మండలం అక్సాన్‌పల్లి గ్రామానికి చెందిన యువకులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. పార్టీ గెలుపునకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ నాయకులు జైపాల్ రెడ్డి, అక్సాన్పల్లి గ్రామ సర్పంచ్ నరేందర్ రెడ్డి, ఎంపిటిసి మమత రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ప్రతిపక్షాలకు చోటులేదు

- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి
- ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



**నవతెలంగాణ-ఐడిఏబొల్లారం**

తెలంగాణలో ప్రతిపక్షాలకు చోటు లేదని, అభివృద్ధి, సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలు సంపూర్ణ మద్దతు అందిస్తున్నారని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని బీజేపీ సీనియర్ మహిళా నాయకురాలు, మాజీ వార్డు సభ్యురాలు శారద తన బృందంతో కలిసి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జిఎంఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేంద్రం బీజేపీ ప్రభుత్వం తెలంగాణ పట్ల వివక్ష చూపుతూ నిధులు కేటాయించకుండా అభివృద్ధిని అడ్డుకుంటున్నదని ఆరోపించారు. కేవలం మతతత్వ నినాదంతో ప్రజల మధ్య కలహాలు సృష్టిస్తూ రాజకీయ లబ్ది పొందాలని చూస్తోందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా సీఎం కేసీఆర్ వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే అవినీతి పథకాలకు మారుపేరని, నోట్ల కోసం సీట్లను అమ్ముకుంటున్న చరిత్ర వారికే దక్కిందన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ, బీఆర్ఎస్‌కి తన విజయాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని శ్రీ పూరి జగన్నాథ్ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కౌన్సిలర్ చంద్రారెడ్డి, మాజీ జెడ్పీటీసీ బాల్ రెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యుత్ సబ్ స్టేషన్‌లో పూజలు

**నవతెలంగాణ-న్యాల్‌కల్**

మండంలోని మామిడ్గి గ్రామంలో గల విద్యుత్ సబ్ స్టేషన్‌లో దసరాను పురస్కరించుకుని విద్యుత్ ఏఈ అర్జున్ ఆధ్వర్యంలో ఆదివారం ఆయుధ పూజలు నిర్వహించారు. విద్యుత్తు అంతరాయం లేకుండా మంచిగా కొనసాగాలని ఆకాంక్షించారు. మండలంలోని విద్యుత్ వినియోగదారులకు, ప్రజలకు, అధికారులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ డీఈ లక్ష్మీనారాయణ, విద్యుత్ ఏడీఏ రజినీకాంత్, ఏఈలు అర్జున్, సతీష్, లైన్‌మెన్ కిష్టారెడ్డి, విద్యుత్ సిబ్బంది ఉన్నారు.

## ఎవ్వరినీ నేను వ్యక్తిగతంగా విమర్శించను

- నా పనితోనే.. నాకు ప్రజల్లో గుర్తింపు తీసుకు వస్తుంది
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏ.చంద్రశేఖర్



**నవతెలంగాణ-జహీరాబాద్**

తాను ఎవ్వరినీ వ్యక్తిగతంగా విమర్శించనని, తన పనే తోనే తనకు ప్రజల్లో గుర్తింపు తీసుకువస్తుందని మాజీ మంత్రి, జహీరాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏ.చంద్రశేఖర్ అన్నారు. జహీరాబాద్‌లోని తన నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. 'వస్తున్నా మీ కోసం' కార్యక్రమాల్లో భాగంగా ఇప్పటివరకు 98 గ్రామాలు పర్యటించానని.. అక్కడి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నానన్నారు. ప్రజలతో ఎన్నుకొ బడిన కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులను ప్రభుత్వం పట్టించు కోకుండా.. గ్రామాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకె ళ్లినా పరిష్కరించలేదన్నారు. ప్రభుత్వ పక్షపాత ధోరణి వాళ్లనే గ్రామాల్లో కనీస సౌకర్యాలు కరువయ్యాయని, ముఖ్య ంగా రోడ్లు అధ్వానంగా ఉన్నాయన్నారు. గత కాంగ్రెస్ నాయకులు బాగారెడ్డి, గీతారెడ్డి చేసిన కృషి ఫలితంగానే ఈ ప్రాంతంలో పరిశ్రమలు, పీజీ కళాశాలలు వచ్చాయన్నారు. కానీ ప్రస్తుతం అవి నిర్వీర్యం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దానికి కారణం బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ప్రజలు గమనించాలన్నారు. స్థానిక యువతలో ఉపాధి సమస్యలు ఉన్నాయని అందుకోసం స్థానిక పరిశ్రమలలో స్థానికులకే 80 శాతం ఉద్యోగాలు వచ్చే విధంగా కృషి చేసా_నని భరోసా కల్పించారు. చెరకు రైతులకు పరిశ్రమల యాజ మాన్యం నుంచి రూ.9 కోట్లు రావాల్సి ఉందని.. తాను గెలిచిన వెంటనే రైతులందరికి డబ్బులు ఇప్పిస్తానన్నారు. ఇచ్చిన వాగ్దానాలను ఒక్కటి కూడా కేసీఆర్ నెరవేర్చలేదని విమర్శించారు. సోనియాగాంధీ మాటప్రకారం తెలంగాణ ఇచ్చిందని ప్రజలకు కాంగ్రెస్ పార్టీపైన విశ్వాసం ఉందన్నారు. కాంగ్రెస్ గెలిస్తే 6 గ్యారంటీలు అమలు అవుతాయని ప్రజలు గట్టిగా నమ్ముతున్నారని.. అందుకోస మే కాంగ్రెస్‌కు పట్టం కట్టాలని చూస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలన్నీ బీఆర్ఎస్ నాయకులకే ఇస్తున్నారని ప్రతీ గ్రామం నుంచి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. కానీ కాంగ్రెస్ గెలిస్తే వివక్ష చూపించకుండా అందిరికి సమానంగా పథకాలు వర్తింపచేస్తామన్నారు. అందుకే అందరు చేయి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. జహీరాబాద్ నియోజకవర్గం ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ ఉజ్వల్ రెడ్డి, రాములు యాదవ్, శుక్లవర్ధన్ రెడ్డి, అసెంబ్లి ఇన్చార్జి నరసింహారెడ్డి, హనుమంతరావు పాటిల్, నర్సింలు , అనంత నవీన్ కుమార్, నరసింహారెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## చింత ప్రభాకర్ విజయానికి కృషి చేస్తాం

**నవతెలంగాణ-సంగారెడ్డి**

సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యేగా చింతా ప్రభాకర్ విజయానికి ప్రతీ ఒక్కరం కృషి చేస్తామని సంగారెడ్డి పట్టణంలోని 38వ వార్డు యువకులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. సంగారెడ్డి పట్టణంలోని 38వ వార్డు జలాల్ బాగ్ కౌన్సిలర్ యాకూబ్ అలీ అధ్వర్యంలో మైనార్టీ నాయకుల సమావేశాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. చింతా ప్రభాకర్ కృషితోనే వార్డు అభివృద్ధి చెందిందని వారు ధన్యవాదాలు తెలిపారు. సంగారెడ్డి అభివృద్ధి కావాలంటే చింతా ప్రభాకర్ గెలవాలన్నారు. తదనంతరం ఆయన్ను మైనార్టీ నాయకులు శాలువాతో సన్మానించి పూల మాలలతో సత్కరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ షేక్ అంజద్, కో ఆప్షన్ నంబర్ షకీల్, మసూద్, యూనిస్, జలెందర్, వార్డు పెద్దలు యువకులు పాల్గొన్నారు.



## 21వ ఇర్ఫాని దర్గా ఉర్సు ఉత్సవాలు

**నవతెలంగాణ-సంగారెడ్డి**

21వ ఇర్ఫాన్ని దర్గా ఉర్సు ఉత్సవాలు నవంబర్ మూడు నాలుగువ తేదీల్లో జరుగనున్నట్టు దర్గా పీఠాధిపతి హకీమ్ ఉమర్ బిన్ అహ్మద్ తెలిపారు. ఆదివారం ఉర్సు ఉత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. నవంబర్ 3న దండం ఊరేగింపు, 4న దీపారాధన ఖవ్వాలి, అన్నదానం నిర్వహించడం జరుగుతుంద న్నారు. అఖిలభారత కవి సమ్మేళనం నిర్వహిస్తున్నామన్నారు. ఉర్సు ఉత్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో షకీల్, జలీల్, షోహెల్, అమర్, మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.


## బతుకమ్మ పోటీలో విజేతలకు బహుమతుల ప్రదానం



**నవతెలంగాణ-జహీరాబాద్**

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బతుకమ్మ సంబురాలలో విజేతలుగా నిలిచిన వారికి నామాసభద్రం ట్రస్ట్ ఆధ్వర్యంలో నగదు బహుమతులను ప్రదానం చేశారు. ఆదివారం రాత్రి ఆర్యవైశ్య సంఘం, ఆర్య వైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో బతుకమ్మ సంబురాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున హాజరై బతుకమ్మ పోటీల్లో పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి నామా సుభద్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ తరపున అధ్యక్షుడు నామా రవికిరణ్ బహుమతులను అందజేశారు. కాగా మొదటి బహుమతిగా కొత్త సురేఖకు రూ.5వేలు, రెండో బహుమతి రూ.3వేలను సూరంపల్లి వాణి, మూడో బహుమతి రూ.2వేలను కొబ్బాజి జ్యోతిలతో పాటు మరో ఇద్దరికీ రూ.1000 చొప్పున బహుమతులను అంద జేశారు. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ప్రభుత్వ ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి, గాద వసుందర, అమృత జాజిలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి పద్మ, ఉపాధ్యక్షులు ర్యగాల వీరమని, మంకాల్ లత, కోశాధికారి బెజుగం సుప్రియ, మహిళా సభ్యులు, సంఘం ప్రధాన కార్యదర్శి రవికిరణ్, ఉపాధ్యక్షులు. బాల్ చందర్, శ్రీనివాస్, పాండయ్య కల్చరల్ ప్రోగ్రాం ఇంచార్జి సత్యనా రాయణ హాజరయ్యారు.

## దుర్గాదేవి మండపంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**నవతెలంగాణ-జోగిపేట**

జోగిపేట పట్టణం క్లాక్ టవర్ వద్ద రుద్రసేన అధ్వర్యంలో ఏర్పాటుచేసిన దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కమిటీ సభ్యులు ఆయన్ను శాలువాతో సన్మానించారు. పబ్బతి హనుమాన్ దేవాలయం వద్ద దుర్గా భవాని అమ్మవారి వద్ద అయ్యప్ప నర్సింలు, శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెట్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి, జిల్లా బీఆర్ఎస్ నాయకులు జైపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, మాజీ బీఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ శివ శేఖర్, 12వ వార్డు కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు, పట్టణ అధ్యక్షులు సార శ్రీధర్, మాజీ కౌన్సిలర్లు పలుగు గోపాల్, తుపాకుల సునీల్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, బిర్లా శంకర్, రుద్రసేన సభ్యులు మదారి సంతు, శ్రీహరి, భాను, మోహన్, పవన్, సురేష్, కార్తీక్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లో చేరికలు..

**నవతెలంగాణ-జిన్నారం**

మండల పరిషత్ అధ్యక్షులు దమ్మగోని రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు యు.సుధాకర్, వావిలాల గ్రామ శాఖ అధ్యక్షుడు రఘురామ్, నాయకులు కె వీరేష్, సిహెచ్.వెంకటేష్, టి శ్రీనివాస్, పి.లక్ష్మణ్ ముదిరాజ్‌లు బీజేపీ పార్టీని వీడి పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కండువాలు కప్పి కేఎస్‌జీ వారిని పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధించడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్ గౌడ్, వావిలాల గ్రామపంచాయతీ వార్డ్ మెంబెర్స్ కరుణాకర్, సాయి,శ్రీనివాస్, నాయకులు వెంకటేష్,రమేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలి



**నవతెలంగాణ-పుల్కల్**

ముస్లిం మైనార్టీలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని.. అలాగే తమ హక్కుల సాధన కోసం అందరూ ఏకతాటిపైకి రావాలని ముస్లిం వెల్ఫర్ సొసైటీ నాయకులు పిలుపునిచ్చారు. పుల్కల్ మండల కేంద్రంలో ఆదిఆవరం భారీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉమ్మడి పుల్కల్ మండల నాయకులు భారీ సంఖ్యలో హాజరై మాట్లాడారు. ముస్లిం మైనార్టీ లు తమ హక్కుల సాధన కోసం పోరాటాలు చేయాలన్నారు. ప్రభుత్వాలు ముస్లిం మైనారీలను కేవలం ఓటు బ్యాంకు గా వాడుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇకనుండి అందరూ ఏకతాటిపైకి వచ్చి తమ హక్కుల సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలకు నామినేటేడ్ పదవులు ఇవ్వాలని.. ప్రత్యేక నిధులు కేటాయించి తగిన న్యాయం చేయాల పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పుల్కల్ ఉమ్మడి మండల ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఎక్సైజ్ సీఐని ట్రాన్స్‌ఫర్ చేయాలి



**నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్**

ఎన్నికల నిబంధలను తుంగలో తొక్కి.. ఇష్టారీతిన వైన్స్, బెల్టు షాపులు తెరుస్తున్నప్పటికీ స్థానిక ఎక్సైజ్ సీఐ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని.. ఎన్నికల నిబంధనలు తుంగలో తొక్కుతున్న సదరు సీఐని వెంటనే ట్రాన్స్‌ఫర్ చేయాలని సీపీఐ(ఎం) ఖేడ్ ఏరియా కన్వీనర్ చిరంజీవి డిమాండ్ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. నారాయణఖేడ్ పట్టణంలోని మద్యం, బెల్టు షాపులు ఉదయం నాలుగున్నర నుంచే తెరుస్తున్నారని.. ఈ విషయాన్ని సీఐ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. 2017లో ఇక్కడకు సీఐగా వచ్చిన ఆయన.. ఏ ఒక్క దుకాణంలో తనిఖీలు చేసిన దాఖలాలు లేవని ఆరోపిం చారు. ఎన్నికల నేపథ్యంలో నిబంధనలకు విరుద్ధంగా వైన్‌షాపులు, మద్యం దుకాణాలు నడుస్తున్న సిఐ పట్టించుకోవడంలేదని.. పరిస్థితి ఇలానే ఉంటే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## ఆటో ఢీకొని ఒకరు మృతి



**నవతెలంగాణ-చేగుంట**

వ్యవసాయ పొలంకు నడుచుకుంటూ వెళుతున్న వ్యక్తిని వేగంగా వస్తున్న ఆటో ఢీ కొట్టడంతో ఒకరు మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వివరాలిలా ఉన్నాయి. చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామానికి చెందిన కంచనపల్లి రాములు యాదవ్ (70) ప్రతిరోజులాగే ఆదివారం కూడా తన వ్యవసాయ పొలానికి నడుచుకుంటూ వెళ్తున్నారు. చేగుంట నుంచి బోనాల వైపు వెళుతున్న ఆటో డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల రాములు యాదవ్‌ను ఆటో ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రాములు యాదవ్ కింద పడ్డాడు. తీవ్ర గాయాలలైన రాములు యాదవ్‌ను ఆసుపత్రికి తీసుకు వెళ్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. ఈ మేరకు చేగుంట పోలీసులకు కుటుంబీకులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

## దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి

**నవతెలంగాణ-హవేలి ఘనపూర్**



మెదక్ ప్రజలకు ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి, దుష్ట శక్తుల మీద దైవ శక్తులు సాధించిన విజయానికి గుర్తుగా దసరా పండుగ నిర్వహించుకుంటారన్నారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తిమంతమైనదైనా అంతిమ విజయం మంచినే వరిస్తుందని మహిషాసురుడిపై జగన్మాత సాధించిన విజయం ప్రపంచానికి చాటిందన్నారు. జగన్మాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు వరించేలా దుర్గామాత దీవించాలని ఎమ్మెల్సీ ప్రార్థించారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని, అన్నింటా విజయాలు సిద్ధించాలని కోరుకుంటూ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

## బగలాముఖీ శక్తిపీఠం మహాద్వారం నిర్మాణానికి శంకుస్థాపన

పాల్గొన్న హైకోర్టు న్యాయవాది జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్



**నవ తెలంగాణ-నర్సాపూర్**

శివంపేట మండల కేంద్రంలోని శ్రీబగలాముఖీ శక్తిపీఠం మహాద్వారం నిర్మాణానికి హైకోర్టు న్యాయవాది జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ శంకుస్థాపన చేశారు. స్వర్గీయ జిన్నారం పెద్దగౌని లింగయ్య గౌడ్-అంజమ్మ జ్ఞాపకార్థం శ్రీగురుపీఠం ఫౌండర్ చైర్మన్, బగలాముఖీ ట్రస్ట్ సభ్యులు, హైకోర్టు న్యాయవాది జిన్నారం శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో నిర్మించతలపెట్టిన మహాద్వారం నిర్మాణ పనులకు అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ, జిల్లా ఆర్థిక, ప్రణాళిక సంఘం సభ్యులు, శివ్వంపేట జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తతో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్, సూర్యం కుమార్ గౌడ్, వంజరి కొండల్, బాసంపల్లి పోచగౌడ్, లక్ష్మినర్సయ్య, కోవూరి వెంకటేష్, పంబల్ల సంతోష్, కొత్తపేట శ్రీనివాస్ గౌడ్, రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

### గూడూరులో బోరు మోటార్ ప్రారంభం

యాదవ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయానికి శ్రీగురుపీఠం ఫౌండర్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది శివకుమార్ గౌడ్ తన స్వంత డబ్బులతో ఆదివారం సింగల్ పేజ్ మోటార్‌ను అందించి ప్రారంభించారు. బోరు మోటార్‌ను అందించిన శివకుమార్ గౌడ్‌కు యాదవ సంఘం సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దేవి నవరాత్రి ఉత్సవాలకు రూ.8 వేల చందా



**నవతెలంగాణ-చిలిపిచేడ్**

దేవి నవరాత్రి ఉత్సవాలకు గాను మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు తారా విష్ణువర్ధన్ రెడ్డి రూ.8 వేల చందాను విరాళంగా అందజేశారు. దుర్గామాత విగ్రహాల ను ఏర్పాటు చేసిన శీలం పల్లి, ఫైజా బాద్ గ్రామాలలో ఉత్సవ కమిటీ సభ్యులకు రూ.8 వేల నగదును తారా విష్ణు వర్ధన్ రెడ్డి అందజేశారు. గ్రామ పెద్దలు, భవాని మాత ఉత్సవ కమిటీ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడు పండరి, చిట్కుల్ గ్రామ అధ్యక్షుడు వెంకటరెడ్డి, శీలం పల్లి గ్రామ అధ్యక్షుడు భగవంతు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అందోల్ ఎన్నికల బరిలో వైయస్ఆర్ టీపీ

**వతెలంగాణ-టేక్మాల్**



రానున్న ఎన్నిక బరిలో వైయస్ఆర్ తెలంగాణ పార్టీ అభ్యర్థి పోటీ చేస్తున్నారని అందుకు ప్రజలంతా అందరించాలని ఆ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు టి.నరేష్ కోరారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దొరల పాలనకు చరమగీతం పాడే అవకాశం వచ్చిందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఎస్పీ ఓటమి పాలు కావడం ఖాయమన్నారు. సీఎం కేసీఆర్‌కు విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలు పట్టవన్నారు.

## బీజేపీ అభ్యర్థిగా మురళి యాదవ్ ప్రకటన హర్షణీయం

**నవతెలంగాణ-చిలిపిచేడ్**

నర్సాపూర్ బీజేపీ అభ్యర్థిగా మురళియాదవ్‌ను పప్రకటించడం పట్ల ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రామగోని శ్రీకాంత్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. గత సంవత్సరంలో అక్టోబర్ 9న నియోజకవర్గ స్థాయిలో మెదక్ జిల్లా భాజపా కార్యకర్తల సమక్షంలో కేంద్ర మంత్రి ఉపేంద్ర యాదవ్, బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపి నడ్డా ఆధ్వర్యంలో మురళీయాదవ్ కాషాయం కండువా కప్పుకుని నియోజకవర్గస్థాయిలో నిర్వహించిన కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొంటూ పార్టీ పటిష్టానికి కృషి చేశారు. ఇటీవల లక్నో ఎమ్మెల్యే రాజేశ్వర్ సింగ్‌తో కలిసి నియోజకవర్గంలోని పార్టీ కార్యకర్తలతో కలిసి భారీ ఎత్తున మద్దూరు గ్రామ శివారులో వెలిసిన దత్తలయ్య టెంపుల్ వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి తన బలాన్ని అధిష్టానం ముందు నిరూపించుకున్నారు. అదేవిధంగా మెదక్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనంలో తాను గాయపడిన పార్టీ సిద్ధాంతాన్ని మాత్రం వదలకుండా పనిచేసిన కార్యకర్త మురళి యాదవ్ అని గుర్తించి పార్టీ అధిష్టానం మొదటి లీస్టులోనే నర్సాపూర్ అభ్యర్థిగా మురళి యాదవ్ పేరును ఖరారు చేసింది. మురళి యాదవ్ మాట్లాడుతూ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. మొదటి లీస్టులోనే తన పేరును ఖరారు చేసినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ నియోజకవర్గంలోని ప్రజలందరూ తనను నమ్మి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని వేడుకున్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ ధర్మకర్త కిషన్ రావు దేశ్ ముఖ్





**నవతెలంగాణ-చేగుంట**

చేగుంట మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో శ్రీ దుర్గా మాత నవరాత్రోత్సవాల్లో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ధర్మకర్త కిషన్ రావు దేశ్ ముఖ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించారు. అనంతరం దుర్గామాత మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులతో గ్రామ ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దోరగొల్ల రాములు, మాజీ సర్పంచ్ నాగభూషణం, కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చెక్ పోస్టుల వద్ద ముమ్మర తనిఖీలు

- మెదక్ అదనపు ఎస్పీ (అడ్మిన్) మహేందర్



**నవతెలంగాణ-హవేలి ఘనపూర్**

సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళి ప్రకారం మెదక్ కామారెడ్డి జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద మెదక్ జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎస్.మహేందర్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఆదివారం మండల పరిధిలోని పోచమ్మ రాల్ చెక్‌పోస్ట్ వద్ద జిల్లా ఎస్పీ పి.రోహిణి ప్రియదర్శిని ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళి ప్రకారం జిల్లా చెక్ పోస్టులను ఏర్పాటు చేసి తనిఖీలను చేపట్టడం జరుగుతుందని జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) మహేందర్ తెలిపారు. అక్రమంగా నగదు, మద్యం, మాదకద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించేందుకు జిల్లాలో అన్ని రకాల భద్రతా ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. హవేలీ ఘనపూర్ పోలీస్ స్టేషన్ పరిధి పోచమ్మరాల్ వద్ద ఏర్పాటు చేసిన సరిహద్దు చెక్ పోస్టులను సందర్శించి అక్కడ విధులలో ఉన్న అధికారులు, సిబ్బందికి తగు సూచనలు చేశారు. అనంతరం మెదక్ డీఎస్పీ ఫణిందర్, మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి, హవేలీ ఘనపూర్ ఎస్ఐ ఆనంద్ గౌడ్, ఏఎస్ఐ సమీహుద్దీన్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు







**నవతెలంగాణ- కొల్చారం**

సద్దుల బతుకమ్మ వేడుకలు కొల్చారం మండల వ్యాప్తంగా ఆదివారం ఘనంగా జరిగాయి. మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. అలాగే గ్రామాల్లోని కూడళ్లలో బతుకమ్మలను ఉంచి పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని బతుకమ్మ వేడుకలను నిర్వహించుకున్నారు. అనంతరం గ్రామాల్లోని పొలిమేరలలో ఉన్న చెరువు కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

**నవతెలంగాణ-నార్సింగి**

దసరా నవరాత్రులను పురస్కరించుకుని జరిగే తొమ్మిది రోజుల బతుకమ్మ ఉత్సవాలు ఆదివారం సద్దుల బతుకమ్మతో ముగిశాయి. మండల వ్యాప్తంగా బతుకమ్మ ఉత్సవాలు ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నార్సింగి పట్టణ కేంద్రంలో సర్పంచ్ ఎర్రం అశోక్ గుప్తా, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎఎంసీ వైస్ చైర్మెన్ రాజేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆనవాయితీ ప్రకారం బతుకమ్మలను డప్పు చప్పుళ్ళతో బతుకమ్మలను ఎదుర్కోలు పలుకుతూ ఇళ్ల నుంచి తెచ్చి అంగడి వీధిలోని మధ్య రంగం వద్ద ఉంచారు. బతుకమ్మ పాటలు డీజేలో మోగుతుండగా మహిళలు భక్తిలో మైమరచిపోయి బతుకమ్మ ఆడారు. ఎంపిపి చిందం సబిత రవీందర్ స్వంత గ్రామమైన వల్లూరులో సద్దుల బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీతో పాటు గ్రామ మహిళలు బతుకమ్మ ఆడారు. అనంతరం మహిళలు ఆయా గ్రామాల చెరువులలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా మండలంలో ఎటు చూసినా ఆడపడుచులు రంగు రంగుల పట్టు చీరలు కట్టుకొని, తలపై వివిధ రంగుల, రకాల పూల బతుకమ్మలతో చూపరులను ఎంతో ఆకట్టుకున్నాయి.

**నవ తెలంగాణ-పాపన్నపేట**

మండల కేంద్రమైన పాపన్నపేటలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు కొనసాగాయి. మండలంలోని వివిధ గ్రామాలలో బతుకమ్మ సంబరాలు మహిళలు బతుకమ్మ ఆటలాడుతూ పాటలు పాడుతూ సంబరాలు చేసుకున్నారు. అనంతరం బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకెళ్లి చెరువులో నిమజ్జనం చేశారు.

**నవతెలంగాణ-వెల్దుర్తి**

ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి వ్యాప్తంగా తెలంగాణ సాంస్కృతిక ప్రతిబింబమైన సద్దుల బతుకమ్మ పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే గునుగ, తంగేడు రకరకాల పువ్వులను తీసుకువచ్చి సాయంత్రం వరకు తీరొక్క పువ్వులతో బతుకమ్మలను పేర్చారు. గ్రామ గ్రామాన ప్రధాన వీధుల్లో కూడలిల వద్ద ఆడపడుచులు ఆనందోత్సవాల మధ్య బతుకమ్మ ఆటలు ఆడారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ బతుకమ్మను కొలిచి చెరువులలో నిమజ్జనం చేశారు. ఈ వేడుకల్లో ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి, జెడ్పిటిసి రమేష్ గౌడ్ లు వారి వారి గ్రామాల్లో జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. మాసాయిపేట గ్రామంలో సంఘ సేవకుడు గంగ మల్ల నరసింహారెడ్డి బతుకమ్మను పేర్చి ప్రసాదం పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు మహిళలు బాల బాలికలు ఆనంద కేరింతల మధ్య బతుకమ్మల నిమజ్జనం చేశారు.

**నవతెలంగాణ-టేక్మాల్**

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా ప్రకృతి ప్రసాదించిన, గడ్డి పూలు ఒక్క దగ్గర పేర్చి మహిళలు తమ కష్టసుఖాలను ఆరాధ్య దైవాల మీద పాటలు పాడుతూ కష్టాలు మర్చి విజయగాథల రూపంలో పాటలు పాడుకోవడం తెలంగాణ సాంప్రదాయం. ఈ సాంప్రదాయాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని బతుకమ్మ సంబరాల కోసం నిధులు కేటాయించి సంస్కృతి సాంప్రదాయాలను కాపాడడం కోసం కృషి చేస్తుంది. మండల పరిధిలోని గ్రామాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.

**నవతెలంగాణ-రేగోడు**

మండల కేంద్రమైన రేగోడుతో పాటు ఆయా గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం మహిళలు రంగురంగుల పువ్వులతో అలంకరించిన బతుకమ్మను ఆయా కూడళ్ల వద్ద ఉంచి బతుకమ్మ ఆటలాడి పాటలు పాడారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ సతీమణి పద్మావతి పాల్గొని ఆటలాడుతూ, పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్సింలు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు రాచోటి సుభాష్, ఎంపిటిసి నర్సింలు, రైతు సమితి మండల అధ్యక్షులు రాధా కిషన్ గుప్తా, నాయకులు కృష్ణమూర్తి యాదవ్, రాజు కమల్ తదితరులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-నిజాంపేట**

సద్దుల బతుకమ్మ వేడుకలను నిజాంపేట మండల పరిధిలోని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. డ్రోన్ కెమెరాలతో భారీ ఎత్తున షూటింగులతో సద్దుల బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. మల్లోచ్చే పండగకు మా ఇంటికి రా బతుకమ్మ అంటూ మహిళలు పాటలు పాడుతూ ఆటలు ఆడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనూష లక్ష్మీనరసింలు, ఎంపీటీసీ లహరి కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బజారు రంజిత్ గౌడ్, వై వెంకటేశం, చల్మేటి నాగరాజు, మావురం రాజు, కె వెంకటాపూర్ సర్పంచ్ అనిల్ కుమార్, నార్లాపూర్ సర్పంచ్ అమరసేనారెడ్డి, దయాకర్ మాజీ సర్పంచ్ ధర్మారెడ్డి, కే వెంకటాపూర్ ఎంపీటీసీ భాగ్యలక్ష్మి సిద్ధరాములు, ఉప సర్పంచ్ శేఖర్, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు అక్కల దుబ్బరాజు, పెంటయ్య, రాజేందర్, ముత్యాల సత్యనారాయణ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మహిపాల్, ఎం.ఎస్.ఎస్ సభ్యులు భాస్కర్ గౌడ్, రాజేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# మండలంలో మైనంపల్లి సుడిగాలి పర్యటన



**నవతెలంగాణ-చిన్న శంకరంపేట**

మండల పరిధిలోని పలు గ్రామాలలో మైనంపల్లి రోహిత్ పర్యటించారు. వివిధ పార్టీలకు సంబంధించిన కార్యకర్తలు ఆయా గ్రామ కుల సంఘాల సభ్యులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం మిర్జపల్లి తాండ, సేరిపల్లి, మిర్జపల్లి గ్రామంలో పర్యటించారు. అనంతరం మిర్జపల్లిలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. మిర్జపల్లి యాదవులు మైనంపల్లికి గొంగడి కప్పి గొర్రె పిల్లను బహూకరించారు. యాదవ సంఘం నాయకులకు మైనంపల్లి రోహిత్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనంపల్లి సేవా సంస్థ ద్వారా నియోజకవర్గంలోని ఆయా గ్రామాలలో మూడు వందల బోర్ బావులను తవ్వించామని తెలిపారు. తల్లిదండ్రులు లేని 30 మంది పిల్లలకు మైనంపల్లి సేవా సంస్థ ద్వారా ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించిన ఘనత మైనంపల్లి సేవా సంస్థకే దక్కిందని పేర్కొన్నారు. 9 సంవత్సరాలలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి శూన్యమని ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుల డబ్బుల సంచులు దిగుతున్నాయని అట్టి డబ్బులు ప్రజలవే కావున ఇచ్చిన డబ్బులు తీసుకొని కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చిన్నశంకరంపేట సర్పంచ్ రాజ్ రెడ్డి, రామాయంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగా నరేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీమాన్ రెడ్డి, మనోజ్, సుధాకర్, అరుణ, సత్యనారాయణ, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కసారి దీవించండి.. ప్రజా సేవకే అంకితమవుతా

- మైనంపల్లి రోహిత్




**నవతెలంగాణ-నార్సింగి**

ఎన్నికల్లో ఒకసారి తనను దీవించండని, ప్రజాసేవకే అంకితమవుతానని మెదక్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మైనంపల్లి రోహిత్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని శేరిపల్లి గ్రామంలోని దుర్గామాత మండపంలో, హనుమాన్ దేవాలయంలో, గ్రామంలోని చర్చిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రోహిత్ మాట్లాడుతూ పదవులు లేకున్నా ప్రజలకు తన తండ్రి సేవ చేశారని, అలాగే తాను కూడా ప్రజాసేవకే అంకితమవుతానన్నారు. ఒకసారి మెదక్ అసెంబ్లీ నుంచి ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే మెదక్‌లోనే ఉండి ప్రజల కష్టాలు, ప్రజల సమస్యలను తీరుస్తానని తెలిపారు. డబ్బుల సంచులతో తాను వస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ అబద్ధపు ప్రచారం చేస్తుందన్నారు. తనను గెలిపిస్తే మెదక్ జిల్లాలోనే ఉంటూ ప్రజల సమస్యలను తీరుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్, వార్డ్ సభ్యుడు నర్సింలు గౌడ్, డాక్టర్ నర్సింలు, చిన్న కృష్ణా గౌడ్, చెల్కం మల్లేశం, చేప్యాల బాలాజీ, ఇళ్ల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎర్ర గొల్ల మురళీధర్ యాదవ్

**నవతెలంగాణ-నర్సాపూర్**



నర్సాపూర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్‌ను బీజేపీ అధిష్టానం ప్రకటించింది. మురళీధర్ యాదవ్ రాజకీయంగా అంచలంచెలుగా ఎదుగుతూ వచ్చారు. కండక్టర్ స్థాయి నుంచి నర్సాపూర్ సర్పంచ్‌గా రెండు పర్యాయాలు కొనసాగారు. టీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా పనిచేశారు ప్రస్తుతం నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్‌గా కొనసాగుతున్నారు. బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరారు.

### రాజకీయ ప్రస్థానం

ఎర్రగొల్ల మురళీధర్ యాదవ్ 1985 నుంచి 95 వరకు ఆర్టీసీ కండక్టర్‌గా పనిచేశారు. అప్పటి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ చిలుముల విఠల్ రెడ్డి ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి ప్రవేశించారు. 1995 నుంచి 2000 వరకు సీపీఐ పార్టీ తరపున నర్సాపూర్ గ్రామ సర్పంచ్‌గా పనిచేశారు. 2005 నుంచి 2012 వరకు రెండవ సారి సర్పంచ్‌గా పనిచేశారు. 2008లో టీడీపీ డిస్ట్రిక్ స్పోక్స్ పర్సన్‌గా పనిచేశారు. 2014 నుంచి 2019 వరకు టీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా పనిచేశారు. 2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించి నర్సాపూర్ మున్సిపల్ మొట్టమొదటి చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు. 2022 అక్టోబర్ 9న బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి బీజేపీలో చేరారు. ప్రస్తుతం మురళీధర్ యాదవ్‌ను బీజేపీ అధిష్టానం నర్సాపూర్ బీజేపీ ఎమ్మెల్యేగా అభ్యర్థిగా ప్రకటించింది.

**మురళీధర్ యాదవ్ బయోడేటా**

నర్సాపూర్ పట్టణానికి చెందిన ఎర్ర గొల్ల లక్ష్మమ్మ రామయ్యల దంపతులకు రెండో కుమారుడు మురళీధర్ యాదవ్.
జన్మించిన తేదీ : 28-12--958
కులము: యాదవ్, విద్యార్హత : డిగ్రీ డిష్ కంటిన్యూ
గ్రామం, మండలం : నర్సాపూర్, మెదక్ జిల్లా
భార్య : రాజమణి
కుమారుడు : స్వర్గీయ అజయ్ యాదవ్, కూతురు : దీక్షిత అశ్విని

## మురళీధర్ యాదవ్‌కు టికెట్ ఇవ్వడాన్ని ఖండిస్తున్నాం

బీజేపీ నాయకులు



**నవతెలంగాణ-నర్సాపూర్**

నర్సాపూర్ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థిగా మురళీధర్ యాదవ్‌ను బీజేపీ అధిష్టానం ప్రకటించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ నాయకులు తెలిపారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగయిపల్లి గోపి, రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్ గౌడ్‌లు తీవ్రంగా ఖండించారు. ఆదివారం వారు నర్సాపూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన వ్యక్తికి టికెట్ కేటాయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బీజేపీ కోసం ఎన్నో సంవత్సరాల నుంచి పనిచేస్తూ పార్టీ బలోపేతం కోసం పనిచేస్తున్న తమను కాదని ఈ మధ్యనే పార్టీలో చేరిన మురళీధర్ యాదవ్‌కు కేటాయించడం సరికాదన్నారు. ఈ ఎన్నికల్లో మురళీధర్ యాదవ్‌ను యధావిధిగా ఉంచితే మేము ఆయన కోసం పనిచేయబోమని వెల్లడించారు. నర్సాపూర్ నియోజకవర్గం గురించి బీజేపీ ఎన్నికల కమిటీ చైర్మెన్, ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌కు ఏమి తెలుసన్నారు. నర్సాపూర్ నాయకులతో చర్చించకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం సరైంది కాదన్నారు. బీజేపీ అధిష్టానం నర్సాపూర్ టికెట్ విషయంలో మరో మారు పునరాలోచించి, బీజేపీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న వారికి టికెట్ కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రవి గౌడ్, నాగేష్ గౌడ్, ప్రేమ్ కుమార్ యాదవ్, గుండం శంకర్, అరవింద్ గౌడ్, ప్రేమ్ కుమార్ యాదవ్, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



**నవతెలంగాణ-చేగుంట**

చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామంలో కాంచనపల్లి రాములు యాదవ్ ఆదివారం ఆటో ఢీ కొట్టిన ఘటనలో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్, ఇబ్రహీంపూర్ మాజీ సొసైటీ చైర్మన్ నారాయణరెడ్డి, సర్పంచ్ స్వప్న అంజిరెడ్డి, ఎంపీటీసీ లత ఆనందం, రెడ్డిపల్లి సొసైటీ చైర్మన్ మేకల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సిద్దిపేట
4
సోమవారం | 23 అక్టోబర్ 2023 | www.navatelangana.com

## ఎమ్మెల్యే అభ్యర్థిగా దొడ్ల వెంకట్



**నవతెలంగాణ-సదాశివపేట**

సంగారెడ్డి నియోజకవర్గ తెలంగాణ ప్రజాశక్తి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దొడ్ల వెంకట్‌ను నిర్ణయిస్తు కమిటీ తీర్మానం చేసింది. అలాగే ఆయన్ను సన్మానించి.. గెలుపు కోసం పనిచేస్తామని ప్రతి కార్యకర్త వాగ్దానం చేశారు. అనంతరం దొడ్ల వెంకట్ మాట్లాడుతూ.. పార్టీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించడం సంతోషంగా ఉందన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులను పూర్తి స్థాయిలో నిషేధించాలని.. లేదంటే అధికార పార్టీ ఓటర్లను చాలా ప్రభావితం చేస్తుందన్నారు. అన్ని పార్టీలు బెల్ట్ షాప్‌లను నిషేధించడానికి కృషి చేయాలన్నారు. బెల్ట్ షాపులను పూర్తిగా నిషేదించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారిని కలిసి విన్నవిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బస్వరాజ్ పాటిల్, జిల్లా కార్మిక విభాగం అధ్యక్షులు ఖట్కం వీరేష్ గుప్తా, జిల్లా రాష్ట్ర నాయకులు బ్రహ్మాజీ, ఎర్రోళ్ల రమేష్,జిల్లా ఇంఛార్జి నిరది రవి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరికలు..



**నవతెలంగాణ-న్యాల్‌కల్**

మండలంలోని వడ్డి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ.. అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, బలవంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రణాళిక ప్రకారం ఎన్నికలు నిర్వహించాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

**నవ తెలంగాణ సిద్దిపేట కలెక్టరేట్**

సజావుగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు పక్కా కార్యాచరణ రూపొందించుకుని అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, రాష్ట్ర డీజీపీ అంజనా కుమార్ ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థుల నుంచి వచ్చే ఫిర్యాదులకు తప్పనిసరిగా 24 గంటల వ్యవధిలో తీసుకున్న చర్యలపై లిఖిత పూర్వక సమాధానం చెప్పాలన్నారు. ఎన్నికల ప్రచారం, సమావేశాలు, సభలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థుల నుంచి సువిధా యాప్ ద్వారా లేదా ఆఫ్ లైన్ లో వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు అనుమతులు మంజూరు చేయాలన్నారు. ఎన్నికల ప్రచారంలో వినియోగించే ఆడియో వీడియోలను పరిశీలించి ఎంసిఎంసి ధృవీకరించాలన్నారు. ప్రతి రోజూ ఎంసిఎంసి , సువిధా యాప్, అఫ్ లైన్ దరఖాస్తులపై ఎన్నికల అధికారి దృష్టి సారించాలని అన్నారు. తనిఖీల్లో నగదు, బంగారం సీజ్ చేసే సమయంలో పాటించాల్సిన నిబంధనలపై క్షేత్రస్థాయి అధికారులకు సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు. నగదు సీజ్ చేసే సమయంలో సంబంధిత వ్యక్తులకు సీజ్ చేస్తున్న నగదు, బంగారం వివరాలు, ఎక్కడ అప్పీల్ చేయాల్సి ఉంటుందనే అంశాలను తెలియజేస్తూ రశీదు తప్పనిసరిగా అందించాలన్నారు. సీజ్ చేసిన బంగారం, నగదు రూ.10 లక్షల కంటే తక్కువైతే వెంటనే జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్‌కు అప్పగించాలన్నారు. రూ.10 లక్షల కంటే ఎక్కువ నగదు సీజ్ చేస్తే ఐటీ అధికారులకు అప్పగించాలన్నారు. నగదుపై వచ్చే అప్పీల్ లను సంబంధిత గ్రీవెన్స్ సెల్ లేదా ఐటీ అధికారులు పరిశీలించి నిబంధనలు, ఆధారాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటారన్నారు. ఎన్నికల సమయంలో మనం సీజ్ చేసే నగదు, బంగారం, మద్యం, ఇతర విలువైన అభరణాల గురించి మీడియాకు సమాచారం అందించాలన్నారు. సంబంధిత వ్యక్తులు చేసిన అప్పీల్ అనంతరం విడుదల చేసే నగదు వివరాలు సైతం పాత్రికేయులకు అందించాలన్నారు. దీనికి సంబంధించి ఎప్పటికప్పుడు నివేదిక నిర్దిత నమూనాలో సమర్పించాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వేలెన్సు బృందాలు, వీడియో సర్వేలెన్సు బృందాలతో పాటు తప్పనిసరిగా వీడియో కెమెరా సౌకర్యం ఉండాలని, ప్రతి తనీఖీ వీడియో కేమేరాలో రికార్డు చేయాలన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వలనరబుల్ పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచించారు. వలనరబుల్ పోలింగ్ కేంద్రాల గుర్తించే సమయంలో రాజకీయ పార్టీలు ప్రతినిధులు అందించే ఫిర్యాదులను సైతం దృష్టిలో ఉంచుకోవాలని తెలిపారు. జిల్లాలో ఓటర్ స్లిప్పులు త్వరగా ముద్రించి పంపిణీ చేసే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాలలో ఎన్నికల నిర్వహణపై వస్తున్న వదంతులు అపోహలను నివృత్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, తక్కువ పోలింగ్ నమోదైన పోలింగ్ కేంద్రాలపై అధిక దృష్టి సారించి పోలింగ్ శాతం పెరిగే విధంగా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డిజిపి అంజనీ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్రానికి చేరుకున్న కేంద్ర బలగాలను విస్తృతంగా ఉపయోగించాలన్నారు. ప్రజలకు ధైర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రం నుంచి వచ్చిన బలగాలకు ఎన్నికలు పూర్తి అయ్యేంతవరకు విధులు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలన్నారు. వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జె పాటిల్, కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్వేత, డిఆర్‌ఓ నాగరాజమ్మ, డిపిఆర్‌ఓ బి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.




## దబ్బులు పంచుతున్న బిజెపి కార్యకర్త పై కేసు

**నవ తెలంగాణ -దుబ్బాక**

బిజెపి కార్యక్రమాలకు హాజరుకావాలని ఇంటింటా తిరుగుతూ పలువురు ఓటర్లకు డబ్బులు పంచుతున్న ఓ బిజెపి కార్యకర్త పై ఎలక్షన్ ఎఫ్ఎస్ టి ఇంచార్జ్ వెంకటేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని దుబ్బాక ఎస్ఐ వి.గంగరాజు తెలిపారు.దుబ్బాక పట్టణంలోని అంబేద్కర్ విగ్రహ కూడలి ప్రాంతంలో బిజెపి కార్యకర్త రాజేష్ శనివారం రాత్రి ఇంటింటికి తిరుగుతూ డబ్బులు పంచుతున్నాడన్న సమాచారంతో దుబ్బాక ఫ్లయింగ్ స్క్వాడ్,పోలీసులు అతన్ని పట్టుకొని విచారించామన్నారు.బిజెపి కార్యక్రమాలకు హాజరుకావాలని ఓటర్లను డబ్బుల ద్వారా ప్రలోభానికి గురి చేస్తున్నట్లుగా గుర్తించామన్నారు.అతని నుండి రూ.5 వేల నగదుతో పాటు ఓటర్ లిస్ట్ తో కూడిన ఓ పేపర్ ను స్వాధీనం చేసుకున్నామన్నారు. రాజేష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గంగరాజు తెలిపారు.

## ప్రజలకు విజయ దశమి శుభాకాంక్షలు



**నవ తెలంగాణ - సిద్దిపేట**

విజయ దశమి ( దసరా ) పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలకు మంత్రి హరీశ్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరికి అన్నింటా శుభం చేకూరాలని.. తెలంగాణా ప్రజల జీవితం లో దసరాను మించిన పండుగ లేదున్నారు. అమ్మవారి ఆశీసులు, ప్రజల దీవెన ఎల్లపుడు ఉండాలని, దసరా పండుగ జిల్లాలో ప్రజలకు మరిన్ని విజయాలు అందించాలని కోరుకుంటునానని అన్నారు.

## దుబ్బాకలో మరోసారి ఎమ్మెల్యేగా రఘునందన్ రావు గెలవడం ఖాయం



దేవరాజు పర్స కృష్ణ
**నవతెలంగాణ-మిరుదొడ్డి**

2023 తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ తొలి జాబితాలో రఘునందన్ రావు దుబ్బాక నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా కేటాయించిన సందర్భంగా మిరుదొడ్డి, అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు దేవరాజు, పర్సాకృష్ణల ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసుకుని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దేవరాజు, పర్సా కృష్ణలు మాట్లాడుతూ దుబ్బాకలో మరోసారి రఘునందన్ రావు గెలుపు ఖాయమైందన్నారు. నియోజవర్గంలోని కార్యకర్తలంతా ప్రతి గ్రామంలో సమిష్టిగా పనిచేసి ఎమ్మెల్యే రఘన్న భారీ మెజార్టీ లక్ష్యంగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నర్సింలు, రవి, కొమురయ్య, కనకరాజు, నారాయణరెడ్డి, రమేష్, రజనీకాంత్, లింగం, రాజు, రాములు, గోపి, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అష్టోత్తర శత కలశాభిషేకం



**నవతెలంగాణ-వర్గల్**

ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యా సరస్వతి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఆదివారం అష్టోత్తర శతకలశాభిషేకం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ, యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అలాగే అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, చండీ హెూమం, అలంకరణ, ప్రత్యేకపూజలు, బలిహరణం తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కాగా వేద పండితులు అత్యంత భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించిన కలశ స్థాపన, కలశపూజ, భజనలు ఆధ్యాత్మిక కార్యక్రమాల మధ్య తన్మయత్వంతో చేసిన నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. క్షేత్రానికి విశేష సంఖ్యలో తరలి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు.


## పేదల పెన్నిది కేసీఆర్



**నవతెలంగాణ-జిన్నారం**

సీఎం కేసీఆర్ పేదల పెన్నిది అని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి చేపట్టిన అభివద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. మండలంలోని సోలక్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోచయ్య, జీతయ్య, మల్లేష, లక్ష్మణ్, సత్తయ్య బందం ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే జీఎంఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంగా అనతి కాలంలోనే తెలంగాణను దేశానికి ఆదర్శంగా మార్చిన మహెూన్నత నేత సీఎం కేసీఆర్ అని అన్నారు. 450 పథకాలతో అన్ని వర్గాల ఆర్థిక అభ్యున్నతికి చేయూత అందిస్తున్నారన్నారు. 50 ఏండ్ల పాటు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ అవినీతికి చిరునామాగా నిలిచాయే తప్ప ప్రజల సంక్షేమాన్ని ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదని ఎద్దేవా చేశారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ పార్టీ గతంలో ఇచ్చిన మేనిఫెస్టోను అమలు చేసిందా అని సూటిగా ప్రశ్నించారు. అభివద్ధి, సంక్షేమం మరింత ముందుకు వెళ్లాలంటే రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఘన విజయాన్ని అందించాలని ఎమ్మెల్యే జీఎంఆర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీటీసీ స్వాతి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాములు యాదవ్,పరమేశ్వర్, సుధాకర్, కృష్ణ పాల్గొన్నారు.

## హుసెల్లి సరిహద్దులో మద్యం పట్టివేత



**నవతెలంగాణ-న్యా ల్ కల్**

మండలంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో హుసేల్లి కర్ణాటక సరిహద్దులో పోలీసులు వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. కోడ్ అమలులో ఉండడంతో మద్యం, నగదు, తరలించే వారిపై పటిష్ట నిఘా చేస్తున్నారు. ఆదివారం ఎన్నికల నేపథ్యంలో కర్ణాటక నుంచి వస్తున్న వాహనాన్ని పోలీసులు తనిఖీలు చేస్తుండగా 31 లీటర్ల మద్యాన్ని పట్టుకుని సీజ్ చేసినట్లు హద్నూర్ ఎస్సై రామునాయుడు తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో ఎవరైనా వాట్సప్ గ్రూపులలో వ్యక్తిగత మెసేజ్ పెడితే రాజకీయ పార్టీల రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే కూడా ఎవరైనా సరే కఠిన చర్యలు తప్పవని హద్నూర్ ఎస్సై రామునాయుడు పత్రిక విలేకరులతో అన్నారు.






# పోయిరా గౌరమ్మ.. పోయిరావమ్మ

**నవతెలంగాణ-రాయపోల్**

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను మరచిపోతున్న నేటి కాలంలో వాటిని గుర్తు చేసుకుంటూ నేటి తరానికి అందించాల్సిన బాధ్యత, కర్తవ్యంగా భావిస్తూ ప్రాచీన సంప్రదాయం జానపద సాహిత్యాన్ని పరిరక్షించుకోవడం ఎంతో అవసరం. ప్రపంచంలోనే ఎక్కడ లేని సాంప్రదాయం తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతుంది. ఏ దేవుడిని కలవాలన్న పువ్వులను ఉపయోగించి పూజలు చేస్తారు. కానీ పూలనే పూజిస్తూ తొమ్మిది రోజులు మహిళలు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించే సాంప్రదాయం తెలంగాణ రాష్ట్రంలోనే ఉంది. ఆదివారం బతుకమ్మ పండగ సంబరాలలో చివరి రోజున సద్దుల బతుకమ్మ వేడుకలను మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఆడబిడ్డలు ఘనంగా జరుపుకునే బతుకమ్మ పండుగ సంబరాలు గ్రామాలలో కొనసాగాయి. ప్రతిరోజు ప్రత్యేక పేరుతో బతుకమ్మను మహిళలు ఎంతో ప్రతిష్టాత్మకంగా బతుకమ్మను పూజిస్తారు. మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ, రెండో రోజు అటుకుల బతుకమ్మ, మూడవరోజు ముద్ద పప్పు బతుకమ్మ, నాలుగవ రోజు నాన్న బియ్యం బతుకమ్మ, ఐదో రోజు అట్ల బతుకమ్మ, ఆరవ రోజు అలిగిన బతుకమ్మ, ఏడవ రోజు వేపకాయల బతుకమ్మ, ఎనిమిదవ రోజు వెన్న ముద్దుల బతుకమ్మ, తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మ వరకు బతుకమ్మ సంబరాలను కుటుంబ సభ్యులు, ఆడపడుచులు అత్యంత వైభవంగా జరుపుకుంటారు. బతుకమ్మను తంగేడు, గునుగు, చామంతి పూలతోపాటు తీరొక్క పూవులతో బతుకమ్మ తయారుచేసి కోలాటాలతో బతుకమ్మ ఆటపాటలతో మహిళలు సందడి చేశారు. బతుకమ్మ సంబరాల్లో భాగంగా తీరొక్క పూవ్వులు తీసుకువచ్చి రంగురంగుల బతుకమ్మలను అందంగా పేర్చి తయారు చేశారు. బతుకమ్మలను గౌరీ మాతగా పూజిస్తూ బతుకమ్మ ఆట పూర్తయిన తర్వాత మహిళలతో పాటు కుటుంబ సభ్యులు అందరూ కలిసి గ్రామాలలోని చెరువులో నిమజ్జనం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగ గుర్తించి నిర్వహిస్తోంది.

**నవతెలంగాణ-దౌల్తాబాద్:** మండల వ్యాప్తంగా బతకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. గ్రామ చావడిలా వద్ద గ్రామ పాలకవర్గం అన్ని విధాల ఏర్పాట్లను చేయడం జరిగింది. బతుకమ్మ పండుగ సందర్భంగా దూర ప్రాంతాల్లో వలస వెళ్లిన వారు కూడా ఈ సంవత్సరం స్వగ్రామాలకు చేరుకొని బతుకమ్మ సంబరాల్లో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు యువజన సంఘాల మహిళామూర్తులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-తొగుట:** మండల వ్యాప్తంగా ఆదివారం సద్దుల బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న సందర్భంగా అన్ని గ్రామాలలో సర్పంచ్‌లు చెరువుల వద్ద శుభ్రం చేశారు. గ్రామం నుండి మొదలుకొని చెరువుల వరకు వీధి దీపాలు, బారి లైట్లు ఏర్పాట్లు చేశారు. మహిళలు, ఆడపడుచులు ప్రశాంతంగా ఆడుకునేందుకు డీజే ఏర్పాటు చేశారు. గ్రామాలను గ్రామపంచాయితీ కార్మికులు పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. పండుగ ఏర్పాట్లను పంచాయతీ కార్యదర్శులు స్వయంగా పరిశీలించారు. ఏర్పాట్లు ఘనంగా ఉండేలా చూడాలని ఆయా గ్రామాల ఎంపీటీసీలు అధికారులకు సూచించారు.

**నవతెలంగాణ-జగదేవపూర్:** జగదేవపూర్ మండల వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండల వ్యాప్తంగా ఆడపడచులు, మహిళలు కొత్త బట్టలు ధరించి బతుకమ్మ పాటలతో సంబురాలు చేసుకున్నారు. బతుకమ్మ బతుకమ్మ అంటూ ఆడిపాడారు. ఆడపడుచులు ఆనందోత్సవల మధ్య బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. చెరువు కట్టలపై స్థానిక సర్పంచ్‌లు రంగురంగుల విద్యుత్ దీపాల తో అలంకరించారు.

**నవతెలంగాణ-మర్కుక్:** సద్దుల బతుకమ్మ వేడుకల సందర్భంగా మంఎస్‌ల పరిధిలోని 16 గ్రామాలలో సర్పంచ్‌ల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంప్రదాయ బద్దంగా మహిళలు, చిన్నారులు సద్దుల బతుకమ్మ అలంకరించి, తెలంగాణ యాస బాషలో రకరకాల పాటలను పాడుతూ బతుకమ్మను చెరువులలో నిమర్జనం చేస్తూ విడుకోలు పలికారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు తిర్మల్ రెడ్డి, అచ్చంగారి భాస్కర్, గడ్డం ప్రసాద్, లక్ష్మి రాములు గౌడ్, మాధవి రాజిరెడ్డి, ప్రవీణ్, నర్సింలు, పుట్ట మంజుల, ఉప్పరి అరుణ, నాగరాజు, గాయిత్రి, భాగ్య, గాజె నర్సింలు, పట్ట మంజుల, ప్రసన్న, అశోక్ తదితరులున్నారు.

**నవతెలంగాణ-దుబ్బాక రూరల్:** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల వ్యాప్తంగా ఆదివారం అన్ని గ్రామాల్లో సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటేలా జరుపుకున్నారు. 9 రోజులు తీరొక్క పువ్వులతో మహిళలు బతుకమ్మను పేర్చి గ్రామాల్లోని ప్రధాన కూడలి వద్ద తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయం ఉట్టిపడేలా బతుకమ్మ ఆట పాటలు ఆడిపాడారు. అందులో భాగంగానే తిమ్మాపూర్ ఎంపీటీసీ సభ్యురాలు రామవరం మాధవి చంద్రశేఖర్ రెడ్డి తోటి మహిళలతో గ్రామంలో బతుకమ్మ ఆటలు పాటలు ఆడిపాడారు. అనంతరం గ్రామాల్లోని చెరువుల్లో బతుకమ్మ నిమర్జనం చేశారు. అనంతరం చెరువు గట్టుపై సద్దుల బోజనాలు చేసి, సాయంత్రం వేళలలో బతుకమ్మ పాటలతో కోలాటం ఆడారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ మహిళ సర్పంచులు, ఉప సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డ్ సభ్యులు, గ్రామ మహిళలు ఉన్నారు.

**నవ తెలంగాణ - సిద్దిపేట :** ఎండాకాలంలో వానకాలంగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని మంత్రి హరీశ్ రావు అన్నారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని కోమటి చెరువు మినీ ట్యాంక్ బండ్ ను ఆయన సందర్శించి మాట్లాడారు. కెసిఆర్ పాలనలో తెలంగాణ ప్రగతి పథంలో దూసుకుపోతుందన్నారు. బతుకమ్మ పండుగను అధికారికంగా నిర్వహిస్తున్నది బిఆర్ఎస్ సర్కార్ మాత్రమేనన్నారు. సమైక్య పాలనలో చెరువుల్లో బతుకమ్మలు వేద్దామనుకుంటే నీళ్ల ఉండేవి కాదన్నారు. ట్యాంకర్ల ద్వారా చెరువుల్లో నీళ్ల పోసుకొని బతుకమ్మలను నిమజ్జనం చేసుకునే వారమన్నారు. అదే సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా చెరువులు కుండలు నిండుకుండల్ల నిండి ఉన్నాయన్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ వేడుకలు ఆనందోత్సవాల మధ్య జరుపుకుంటున్నారన్నారు. మహిళల కోసం సీఎం కేసీఆర్ ఎన్నో కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. ప్రజల ఆశీస్సులతో కెసిఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందు వరసలో నిలిపారన్నారు. ప్రకృతిని ప్రేమించి పూలను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ వారిది అన్నారు. ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ ఆడపడుచులు బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నారన్నారు. మంత్రి దంపతులు పండుగ సంబరాలలో పాల్గొన్నారు.

**నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్:** హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ కట్టపై ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. సద్దుల బతుకమ్మ వేడుకలకు హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ హాజరయ్యారు. హుస్నాబాద్ మండలం లోని జిల్లాల గడ్డ గ్రామంలో హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస సుభాష్ బతకమ్మ సంబరాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, జెడ్పిటిసి భూక్య మంగా, అక్కన్నపేట ఎంపీపీ మాలోతు లక్ష్మీ బిల్లు నాయక్ ,కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

**నవ తెలంగాణ-సిద్దిపేట:** పట్టణంలోని నార్ల చంద్రయ్య కుటుంబం ప్రతి సంవత్సరం బతుకమ్మ ఉత్సవాలలో తొమ్మిది రోజులలో తొమ్మిది రకాల ప్రత్యేక బతుకమ్మలను తయారుచేసి తమ ప్రత్యేకతను చాటుకుంటారు. రోజుకొక అమ్మవారి రూపంతో బతుకమ్మలను తయారుచేసి ఆడుతుంటారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా శివయ్య విగ్రహంతో కూడిన బతుకమ్మను తయారుచేసి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా నార్ల నాగరాజు మాట్లాడుతూ చాలా సంవత్సరాలుగా తమ కుటుంబం నుండి బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రత్యేక అలంకరణలను చేస్తున్నామని తెలిపారు.

**నవతెలంగాణ-గజ్వేల్:** గజ్వేల్ పట్టణంతో పాటు రూరల్ గ్రామీణ ప్రాంతంలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు నిర్వహించుకున్నారు. ఆదివారం గజ్వేల్ నియోజకవర్గంలో ఘనంగా సద్దుల బతుకమ్మ ఉత్సవాలను మహిళలు నిర్వహిస్తున్నారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయానికి పెద్దపీట వేసే సద్దుల బతుకమ్మ మహిళల ఆటపాటలతో అలరించింది. గజ్వేల్ పట్టణంలోతో పాటు మున్సిపల్ పరిధిలోని ముత్రాస్ పల్లి, రాజురెడ్డి పల్లి తదితర గ్రామాల్లో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. నూతన వస్త్రాలతో చిన్నారులు, పెద్దలు ముస్తాబయి బతుకమ్మలతో బయలుదేరి చెరువు వద్ద బతుకమ్మలను నిమజ్జనం చేశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో మహిళా కౌన్సిల్ సభ్యులు గుంటుక శిరీష, గంశెట్టి చందన, బాలమణి,



రజిత గౌడ్, అర్చన, భాగ్యలక్ష్మి, లక్ష్మి కిషన్ రెడ్డి, విద్యా రాణి, వరలక్ష్మి పాల్గొనగా సద్దుల బతుకమ్మ విజేతల కోసం మున్సిపల్ చైర్మన్ రాజమౌళి పాండవులు చెరువుపై ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు.

**నవతెలంగాణ-జిన్నారం:** మండల కేంద్రమైన జిన్నారంలో ఆదివారం బతుకమ్మ సంబరాల్లో భాగంగా సద్దుల బతుకమ్మ పండుగను అత్యంత సంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి మహిళలు భారీగా ఊరేగింపు కార్యక్రమాలను గ్రామాల వారిగా చేపట్టారు. స్థానికంగా గల కోదండ రామాలయం ప్రాంగణానికి చేరుకొని బతుకమ్మ పాటలు ఆటలతో మహిళా మనలో ఒకరికి ఒకరు పోటీపడుతూ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. బతుకమ్మ పాటలతో విద్యుత్ దీపాల అలంకరణ మధ్య భారీ స్థాయిలో పాల్గొన్న మహిళలు బతుకమ్మలను ఒకచోట పేర్చి ఆటపాటల అనంతరం బతుకమ్మ ఘాటుకు చేరుకొని గంగమ్మ తల్లి చెంతకు బతుకమ్మలను సాగనంపారు. మండల పరిధిలోని కొడకంచి, మాదారం, లక్ష్మీపతి గూడెం, గడ్డపోతారం, చెట్ల పోతారం, అలీనగర్, వావిలాల, మంగంపేట, ఊట్ల, దాది గూడెం, సోలక్పల్లి, శివానగర్, జంగంపేట, కాజిపల్లి, రాళ్లకత్వ, రాళ్లకత్వ తాండ, నల్తూరు, మంత్రిగుంట, కొర్లకుంట, తదితర గ్రామాల్లో బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.













**PUBLIC NOTICE**

The General public hereby intbrmed that **Smt. BURUGUPALLI SUNITHA, W/o. Sri. BURUGUPALLI PRAVEEN,** about 29 years, 0cc: Agriculture. R/o. H. No. 2-91, Mylaram Village, Wargal Mandal, Siddipet District, Telangana State., has approached the Maredpally Branch, Shriram Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **Smt. BURUGUPALLI SUNITHA** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF TILE PROPERTY**

All that the A.C.C. Roof House Bearing No. 2-69/3, (PTIN /Assessment No. 320703000053), admeasuring 100 Sq. yds., (ACC House constructed plinth area 245 Sft.,), Mylaram Village, Wargal Mandal, Siddipet District, Regn. Sub-Dist: Gajwel, Regn. Dist: Siddipet at Sangareddy, G.P. Mylaram, M.P.P. Wargal, Z.P.P. Siddipet, Telangana State and bounded by: NORTH : House of Burugupally Kanakaiah, SOUTH : C.C. Road, EAST : House of Masti Sailu, WEST : House of Burugupalli Ramulu.

**P. SRINIVASA RAO**
**ADVOCATE**
Flat No. A-14, Ground Floor, Srinivasa Heights Apts, Hyderabad-39.
Cell: 9346666438

**PUBLIC NOTICE**

The General public hereby informed that **Sri. DABBETA SATYA-NARAYANA, S/o. Sri. DABBETA YADAGIRI,** about 27 years, Occ: Agriculture, R/o. H. No. 49-281/B, Padma Nagar Phase-I, Chintal, Pochamma Temple, Quthubullapur, Medchal-Malkajgiri District, Telangana State., has approached the Maredpally Branch, Shriram Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **Sri. DABBETA SATYA-NARAYANA** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the R.C.C. House Bearing No. 3-79, (PTIN /Assessment No. 327918800099), admeasuring 120 Sq. yds., (RCC House constructed plinth area 285 Sft.,), Venkatapur (P.T) Village, Jagadevpur Mandal, Siddipet District, Regn. Sub-Dist: Gajwel, Regn. Dist: Siddipet at Sangareddy, G.P. Venkatapur (P.T), M.P.P. Jagadevpur, Z.P.P. Siddipet, Telangana State and bounded by: NORTH : Open Place of Dabbeta Yadaiah, SOUTH : C.C. Road, EAST : Open Place of Gollapally Galaiah, WEST : Open Place of Dabbeta Sathaiah.

**P. SRINIVASA RAO**
**ADVOCATE**
Flat No. A-14, Ground Floor, Srinivasa Heights Apts, Hyderabad-39.
Cell: 9346666438

నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం | 23 అక్టోబరు 2023 | www.navatelangana.com

## మండలాన్ని కరీంనగర్‌లో కలుపుకుందాం

**కాంగ్రెస్ జిల్లాధికార ప్రతినిధి రాజశేఖర్ రెడ్డి విజ్ఞప్తి**



**నవతెలంగాణ-బెజ్జంకి**

ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుని మండలాన్ని యథావిధిగా పూర్వపు కరీంనగర్ జిల్లాలో కలుపుకుందామని కాంగ్రెస్ పార్టీ జిల్లాధికార ప్రతినిధి పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం మండల పరిధిలోని వడ్లూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలపై రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మానకొండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఆయన వెంట మంద శేఖర్, పులిసంతోష్, పులిరాజయ్య, కొమురయ్య, షాబుద్దీన్, బీగుళ్ల మనోజ్, పులి అరుణ్, శ్రీరామ్,పైడిపాల మల్లేశం, పాల్గొన్నారు.

## దుబ్బాకను మరో సిద్ధిపేటగా తీర్చిదిద్దాలి

- ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి



**నవతెలంగాణ-మిరుదొడ్డి**

దుబ్బాకను మరో సిద్ధిపేటగా తీర్చిదిద్దాలని ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి అల్వాల, అందే , మిరుదొడ్డిలో యువకులు, కులసంఘం సభ్యులు, కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లోకి చేరారు. వారికి ఎంపీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో దుబ్బాకను మరో సిద్ధిపేటగా తీర్చిదిద్దడానికి యువత ముందుండి ఒక అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, ఎంపీపీ గజ్జల సాయిలు, జెడ్పిటిసి లక్ష్మీ లింగం, తోట కమలాకర్ రెడ్డి అంజిరెడ్డి, సర్పంచ్‌లు కిష్టయ్య, సుక్క శంకర్, రాములు, లక్ష్మి యాదగిరి, కో ఆప్షన్ సభ్యులు హైమద్, నితిన్, ప్రసాద్ అశోక్ పాల్గొన్నారు.

## పారిశ్శుద్ధ్య కార్మికులకు బట్టల పంపిణీ



**నవతెలంగాణ-మర్కుక్**

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు దసరా సందర్భంగా బట్టలను మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్ ఇవ్వగా జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం, వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు కరుణాకర్ రెడ్డిల చేతుల మీదుగా ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్సింలు, సుధాకర్, స్వామి, తదితరులున్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటా: ఎమ్మెల్యే రసమయి



**నవతెలంగాణ-బెజ్జంకి**

మండల పరిధిలోని వడ్లూర్, గూడెం గ్రామాలకు చెందిన మంకాలి పోచమల్లు, కుసుంబ రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటానన్నారు. ఆయన వెంట మండల, గ్రామ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**నవతెలంగాణ-తొగుట**

దుర్గమ్మ తల్లి ఆశీర్వాదంతో ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలతో ఉండాలని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ఆకాంక్షించారు. మండలంలోని వేంకట్రావుపేట గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత ఉత్సవాల్లో శనివారం రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కంకణాల నర్సింలు, గ్రామ పార్టీ అధ్యక్షుడు పులిగారి శివయ్య, రైతుబంధు అధ్యక్షులు బండారు స్వామిగౌడ్, నాయకులు పిట్ల వెంకటయ్య, ఎర్రోళ్ల చంద్రం పాల్గొన్నారు.

## పారిశ్శుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ



**నవతెలంగాణ-మర్కుక్**

మండలంలోని మర్కుక్ గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు దసరా సందర్భంగా బట్టలను మర్కుక్ అచ్చంగారి భాస్కర్ ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, తదితరులున్నారు.

## చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి



**నవతెలంగాణ-దుబ్బాక/దుబ్బాక రూరల్**

ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడ్డ ఓ వృద్ధుడు చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన మండల పరిధిలోని శిలాజినగర్ గ్రామంలో ఆదివారం జరిగింది. దుబ్బాక ఎస్సై గంగరాజు తెలిపిన వివరాలు ప్రకారం ఈ నెల 20న మాదూరి మల్లయ్య (78) తన ఇంటి వెనకనున్న మామిడి తోటలో ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడ్డారు. తలకు గాయమై మాట పడిపోయింది. వెంటనే దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రికి అక్కడి నుంచి సిద్దిపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మరణించారు. మృతుని కుమారుడు మాదూరి మహేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

## తెలంగాణ ఆడపడుచులకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు



**నవతెలంగాణ-తొగుట**

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా పూలను పూజిస్తూ, పకృతిని ఆరాధిస్తూ అందరినీ ఒకే వేదికపైకి తీసుకొచ్చేది బతుకమ్మ పండుగని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జిడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌ను దుబ్బాక నియోజకవర్గ ప్రజలను, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ప్రపంచ వ్యాప్తంగా బతుకమ్మ పండుగ జరుపుకుంటున్న తెలంగాణ ఆడబిడ్డలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయు ఆరోగ్యాలతో ఉండాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు.

## మృతుల కుటుంబాలకు కవ్వంపల్లి పరామర్శ



**నవతెలంగాణ-బెజ్జంకి:** మండల పరిధిలోని చీలాపూర్, కల్లెపల్లి, వడ్లూర్ గ్రామాలకు చెందిన గంగాధర పర్శయ్య, గూడెం మనెమ్మనిషాని కనుకయ్య, కచ్చుపెద్ద రాజయ్య, మంకాలి పోచమల్లు ఇటీవల ఆనారోగ్య కారణాలతో మృతి చెందారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ కవ్వంపల్లి సత్యనారా యణ మృతుల కుటుంబ సభ్యులను స్థానిక నాయకులతో కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో నాయకులు ఒగ్గు దామోదర్, ముక్కీస రత్నాకర్ రెడ్డి, పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, జనాగం శంకర్, మైల ప్రభాకర్, మంకాల ప్రవీన్, శానగొండ శరత్, మధుసూధన్‌రెడ్డి, మచ్చ కుమార్ పాల్గొన్నారు.

## కామ్రేడ్ కర్రె పెంటయ్య స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి



**నవతెలంగాణ-చేర్యాల**

కామ్రేడ్ కర్రె పెంటయ్య స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడాలని సీపీఐ(ఎం)సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కర్రె పెంటయ్య 34 వ వర్ధంతి సందర్భంగా ఆదివారం చేర్యాల మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎర్రబోసు అశోక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మల్లారెడ్డి మాట్లాడుతూ చేర్యాల ప్రాంత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి పెంటయ్య ఊపిరి పోశారని, పేద,మధ్య తరగతి కుటుంబాలు, రైతుల పక్షాన నిలబడి వారి సమస్యలపై పోరాటాలు నిర్వహించారని అన్నారు. చేర్యాల ప్రాంతంలోని ప్రతి గ్రామ గ్రామాన ఎర్రజెండాను ఎగురవేసి, కమ్యూనిస్టు భావజాలాన్ని ప్రజల్లో తీసుకువెళ్లి వారిని చైతన్యపరిచి పార్టీ బలోపేతానికి కృషి చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెంటయ్య సతీమణి బీరవ్వ, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు దాసరి కళావతి, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు,ఇప్పకాయల శోభ,ఆముదాల నర్సిరెడ్డి,ఎస్డీ.ఇబ్రహీం, ఎండి.అజ్గర్, మేర్గోజు రామచంద్రం,మంచాల నారాయణ, మేర్గోజు మహేష్, పరుశరాములు పాల్గొన్నారు

## దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే



- మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి

**నవతెలంగాణ-రాయపోల్**

దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని రాష్ట్ర అభివృద్ధికి ఆకర్షితులై బీజేపి, కాంగ్రెస్ పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో యువత చేరుతున్నారని మెదక్ ఎంపీ, దుబ్బాక నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం ముంగిస్‌పల్లి గ్రామానికి చెందిన బీజేపి, కాంగ్రెస్ పార్టీల నుంచి యువకులు 50 మంది బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఎంపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 9 సంవత్సరాల కాలంలోనే అనేక రంగాలలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌ది అన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో ఉప ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యే రఘునందన్ రావు కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని రైతులకు రెండు ఎడ్లు, ఒక బండి ఇస్తానని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి ఎన్నికలలో గెలిచారని, నాటి నుండి మూడు సంవత్సరాలు గడిచిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా మరోసారి ప్రజలను మోసం చేయాడానికి ఓటు కోసం గ్రామాలలో తిరుగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, మాజీ ఏఎంసి చైర్మన్ శ్రీనివాస్ గుప్త, రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి,గ్రామ సర్పంచ్ రామోల్ల స్వామి, మద్దూరి బిక్షపతి, మన్నే శ్రీకాంత్, పర్శరములు, మద్దూరి విజయ్ కుమార్, మద్దూరి ఏల్లం,మద్దూరి బిక్షపతి, కనకయ్య, నిగ్గొల్ల స్వామి, కొమ్ము రమేష్, మన్నే రమేష్, మద్దూరి రామస్వామి, మహేష్, రాజు, రామొల్ల నవీన్, కొమ్ము శంకరయ్య, కొనింటీ ప్రసాద్, జోగు చంద్రయ్య, మన్నే చంద్రయ్య, నిగొల్ల కిష్టయ్య, నర్లెంగ కరణకర్, గణేష్, ఎల్లం పాల్గొన్నారు.

## మండల ప్రజలకు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు



**నవతెలంగాణ-తొగుట**

మండల ప్రజలకు బతుకమ్మ దసరా పండుగ శుభాకాంక్షలను వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఆదివారం నవతెలంగాణతో మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయ పండుగను మహిళలు ఆనందోత్సవాలతో నిర్వహించడం గొప్ప విషయమన్నారు. గత తొమ్మిది రోజుల క్రితం పెత్తరమవాస్య రోజు పెద్దలకు బియ్యం ఇవ్వడతో ఎంగిలి పూలతో మొదలై చివరి రోజు సద్దుల బతుకమ్మతో ముగుస్తుందని అన్నారు. తెలంగాణ ప్రజల జీవన విధానం నుంచి పుట్టిన ప్రకృతి పండుగే బతుకమ్మ పండుగని అభిప్రాయం వ్యక్తం చేశారు. దేవుళ్ళను పూజించే పువ్వులే బతుకమ్మగా పూజలందుకోవటం తెలంగాణ ప్రజలకు ప్రకృతి పట్ల ఉన్న ఆరాధన, కృతజ్ఞతాభావనను తెలియజేస్తుందన్నారు. సబ్బండ వర్గాలు సమిష్టిగా జరుపుకొనే బతుకమ్మ పండుగ తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైనదని తెలిపారు. పచ్చదనం, పాడి పంటలు, పశుసంపద, ప్రకృతి వనరుల సమృద్ధితో నేడు మండలం నిండైన బతుకమ్మను తలపిస్తున్నదన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో దుబ్బాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కొత్త ప్రభాకర్ రెడ్డిని భారి మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. మరోసారి నియోజక వర్గం, మండలంలో కొత్త ప్రభాకర్ రెడ్డిని గెలిపించి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని కోరారు.

## కూరగాయలతో అమ్మవారికి అలంకరణ



**నవతెలంగాణ-మర్కుక్**

దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రమైన రంగనాయక స్వామి దేవాలయంలో నెలకొల్పిన దుర్గమాత దేవి ఆదివారం శాఖాబరి రూపంలో దర్శనమిచ్చారు. ఆదివారం మర్కుక్‌లో దుర్గమాత భక్తులు వివిధ రకరకాల కూరగాయలతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డిలు అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం విరాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి అధ్యక్షులు సాయిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుర్వి వెంకటేష్ గౌడ్, సాయి కుమార్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, వార్డు సభ్యులు అన్నారం బాపురెడ్డి, సీనియర్ నాయకులు శ్రీపాల్ రెడ్డి, పేర్ల సాయికుమార్, శ్రీకాంత్ గౌడ్, జైపాల్ రెడ్డి, శివ గౌడ్, బొద్దుల భాస్కర్, బాల నరసయ్య, వినయ్, ప్రవీణ్, సుధాకర్ రెడ్డి, వినయ్ చారి, శివ చారి తదితరులున్నారు.

## సంఘసేవకురాలిని కించపరిచిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేయాలి

- నిందితుడికి రక్షణ కల్పిస్తున్న దుబ్బాక ఎమ్మెల్యే



**నవతెలంగాణ-దౌల్తాబాద్**

ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన ప్రముఖ సంఘ సేవకురాలపై సోషల్ మీడియాలో అసభ్యకరంగా కామెంట్ చేసిన బీజేపీ కిసాన్ మొర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తిండ్ల సత్యంను అరెస్టు చేయడంలో పోలీసుల నిర్లక్ష్యం తగదని ముస్లిం మైనారిటీ, దళిత, బహుజన, ప్రజా సంఘాలు మండిపడ్డాయి. నిందితుడిని తక్షణమే అరెస్టు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. ఆదివారం దౌల్తాబాద్ ప్రెస్‌క్లబ్‌లో ముస్లిం మైనారిటీ, దళిత బహుజన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాల జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కరికె శ్రీనివాస్, జిల్లా కోఆప్షన్ సభ్యులు రహీమొద్దీన్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డప్పు శివరాజ్, జాతీయ మాల మహానాడు రాష్ట్ర నాయకులు తుమ్మ శ్రీనివాస్ మాట్లడుతూ సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా నిరుపేద ప్రజలకు, అనాథ పిల్లలకు, పేద కుటుంబాలకు నిత్యం సమాజ సేవ చేస్తు, అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న సంఘ సేవకురాలును అవమానపరచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అలాంటి వ్యక్తులకు దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు రక్షణ కల్పించడం సమంజసం కాదన్నారు. తక్షణమే సత్యంను అరెస్టు చేసి జైలుకు పంపి, చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. లేనియెడల ముస్లిం మైనార్టీ, దళిత బహుజన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్, రాయపోల్, తొగుట కోఆప్షన్ సభ్యులు అహ్మద్, పర్వేజ్, మ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి భాలిగారి కృష్ణ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు జంగపల్లి సాయిలు, మైనారిటీ, దళిత బహుజన సంఘాల నాయకులు బండారు లాలు, సంభగ యాదగిరి, ఫరీద్, సలీం, కిరణ్, పసి నర్సింలు పాల్గొన్నారు.

## గజ్వేల్ శాసనసభ అభ్యర్థిగా ఈటల రాజేందర్

- కేసీఆర్‌పై పోటీకి దించిన బీజేపీ అధిష్టానం
- అసెంబ్లీ ఎన్నికల బరిలో 8వ సారి ఈటెల పోటీ



**నవతెలంగాణ-గజ్వేల్**

వచ్చే ఎన్నికల నేపథ్యంలో గజ్వేల్ శాసనసభ బీజేపీ అభ్యర్థిగా రాజేందర్‌ను అధికారికంగా ప్రకటించింది. సీఎం కేసీఆర్ గజ్వేల్ సిట్టింగ్ ఎమ్మెల్యే ఉండడంతో మూడోసారి కూడా ఇక్కడినుండే పోటీ చేస్తున్నారు. బీజేపీ అధిష్టానం ముఖ్యమంత్రి కేసీఆర్‌పై బలమైన అభ్యర్థిని దించాలని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను బరిలో దించింది. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నుంచి గెలుపొందిన రాజేందర్ 2003లో తెలంగాణ రాష్ట్ర సమితిలో చేరారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్‌లో చేరి 2004 ఎన్నికల్లో కమలాపూర్ నియోజవర్గం నుంచి పోటీ చేసి టిడిపి అభ్యర్థి ముద్దసాని దామోదర్ రెడ్డిపై తొలిసారిగా ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2008 ఉప ఎన్నికల్లో రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో బీఆర్ఎస్ పార్టీ తరపున సీఎల్పీ నేతగా రాజేందర్ పనిచేశారు. 2009 నియోజకవర్గంలో భాగంగా కమలాపురం నియోజకవర్గ హుజురాబాద్‌గా మారింది. 2009లో కాంగ్రెస్ అభ్యర్థి కృష్ణ మోహన్ రావుపై, 2010లో జరిగిన ఉప ఎన్నికల్లో ముద్రస్వామి దామోదర్ రెడ్డిపై గెలిచి నాలుగోసారి ఎమ్మెల్యేగా గెలిచారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014లో కాంగ్రెస్ అభ్యర్థి సుదర్శన్ రెడ్డిపై గెలిచి కేసీఆర్ తొలి మంత్రి వర్గంలో ఆర్థిక ప్రణాళిక చిన్న మొత్తాల పొదుపు పౌరసరఫరాల తదితర శాఖలకు మంత్రిగా పనిచే శారు. 2019లో రెం డోసారి మంత్రివర్గంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా పనిచేశారు. ఈటల రాజేంద్రపై భూకబ్జాల నేపథ్యంలో 2021 మే 1న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ నుంచి ఆయనను తొలగించారు. మే 2న మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేశారు. ఆ తర్వాత బీజేపీలో చేరేందుకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షులను కలిశారు. 2021 జూన్ 12న బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. 2021 జూన్ 14న బీజేపీలో చేరారు. 2021 అక్టోబర్ 30న జరిగిన బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి 23 వేల మెజార్టీతో ఆయన గెలుపొందారు. కాగా నవంబర్ 30 2023 లో జరిగే గజ్వేల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా ఈటల రాజేందంర్‌ను రంగంలో దించారు. 2003 ముందు గజ్వేల్ నియోజకవర్గ వర్గల్, ములుగు మండలాల్లో ఆయనకు పౌల్ట్రీ ఫారాలు ఉండేటివి వాటిని ఆయన సతీమణి జమున నిర్వాహ చూసేది. అదే దృష్టితో ప్రస్తుతం బీజేపీ గజ్వేల్ టికెట్ కోసం అయినా ప్రయత్నం చేసి సక్సెస్ అయ్యారు. కాగా ఈటెల రాజేందర్ ఇప్పటివరకు ఏడుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు. 8వ సారి గజ్వేల్ అసెంబ్లీ బరిలో పోటీకి దిగుతున్నారు.

ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ 1964 మార్చి 20న కరీంనగర్ జిల్లా కమలాపురంలో ఈటల మల్లయ్య దంపతులకు జన్మించారు. ఈటల రాజేందర్ సతీమణి జమున, సంతానం కూతురు, కుమారుడు ఉన్నారు. ప్రస్తుతం మేడ్చల్ జిల్లా షామీర్‌పేటలో నివాసం ఉంటున్నారు. బీఎస్సీ, ఉస్మానియా యూనివర్సిటీ లో చదువుకున్నారు.

## బీఆర్ఎస్‌తోనే దుబ్బాక అభివృద్ధి



- దుబ్బాక ఎమ్మెల్యే అసత్య ప్రచారాలు మానుకోవాలి
- చిట్టాపూర్ గ్రామ సర్పంచ్ పోతానక రాజయ్య

**నవతెలంగాణ-దుబ్బాక రూరల్**

బీఆర్ఎస్ తోనే దుబ్బాక అభివృద్ధి సాధ్యమని, రానున్న ఎన్నికల్లో దుబ్బాక గడ్డపై తిరిగి గులాబీ జెండా ఎగరడం ఖాయమని చిట్టాపూర్ గ్రామ సర్పంచ్ పోతానక రాజయ్య అన్నారు. ఆదివారం అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలోని చిట్టాపూర్ గ్రామంలో 150 మందితో బీఆర్ఎస్ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు నియోజకవర్గ అభివృద్ధికి కేంద్రం నుండి ఒక్క రూపాయ కూడా నిధులు తేలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతోనే దుబ్బాకలో అభివృద్ధి అయ్యిందన్నారు. గెలిచిన మూడేళ్లలో తనతోనే దుబ్బాక అభివృద్ధి జరిగిందని చేస్తున్న అసత్య ప్రచారాలు మానుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పెంటయ్య, భూత్ అధ్యక్షులు వేణు, ఏఎంసి డైరెక్టర్ ప్రమోద్, వెంకట్, సందీప్, టిఆర్ఎస్ కేవి రఫోద్దీన్, సతీష్, నాగ మల్లయ్య, సిద్ధి రాములు తదితరులున్నారు.

## గజ్వేల్ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థిగా ఈటెల రాజేందర్

- సంబరాలు నిర్వహించిన బీజేపీ నాయకులు



**నవతెలంగాణ-గజ్వేల్**

బీజేపీ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా ఈటెల రాజేందర్‌ను ప్రకటించడంతో ఆదివారం స్థానిక బీజేపీ నాయకులు సంబరాలు నిర్వహించుకున్నారు. గజ్వేల్ ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించుకొని స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గ నాయకులు బండారు మహేష్ మాట్లాడుతూ గజ్వేల్ అసెంబ్లీ అభ్యర్థిగా ఈటెల రాజేందర్‌ను ప్రకటించడం సంతోషకరమన్నారు. గజ్వేల్‌లో కేసీఆర్ మీద ఈటెల రాజేందర్‌యే సరైన వ్యక్తి అని అతని రాకకోసం నియోజకవర్గం అంత వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తుందన్నారు. ఈటెల ఇచ్చిన మాట ప్రకారమే కేసీఆర్ మీద పోటీ చేస్తున్నారు. కేసీఆర్‌కి పూర్తిగా ఈటెల భయం పట్టుకుందన్నారు. కచ్చితంగా గజ్వేల్ గడ్డమీద బీజేపీ జెండా ఎగర వెయ్యడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏళ్ల రాంరెడ్డి, గజ్వేల్ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పేర్ల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు పుప్పాల మధుసూధన్, మండల అధ్యక్షులు పంజల అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు పెండ్యాల శ్రీనివాస్, పంజాల వెంకటేష్ గౌడ్, నాయకులు సిల్వర్ జనార్ధన్, మర్కాంటి ఎగొండ స్వామి, ఆనంద్ గౌడ్, నవీన్, నాయిని సందీప్, కషమైన సందీప్, గడ్డమిది ప్రశాంత్, సంతోష్, రాజు, గణేష్ పాల్గొన్నారు.

## కమిషన్ చైర్మెన్ భక్తి వెంకటయ్యను విమర్శించడం సరికాదు



- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నగరం రవి

**నవతెలంగాణ-మిరుదొడ్డి**

దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు దళిత బిడ్డ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను విమర్శించడం సరికాదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నగరం రవి అన్నారు. ఆదివారం అక్బర్పేట భూంపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏ ఒకటి కూడా ఎమ్మెల్యే నెరవేర్చలేదని, బొంపల్లి బేగంపేట గ్రామాల్లో ప్రచారంలో భాగంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను స్వార్థ రాజకీయాము కోసం పనిచేస్తున్నారని అనడం ఎంతవరకు సమంజసమన్నారు. పేద, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికై ఎంతగానో పనిచేస్తున్న వెంకటయ్యను విమర్శించడం సరికాదన్నారు. నేడు ఎమ్మెల్యే రఘునందన్ రావు ఎక్కడ అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. ఎమ్మెల్యేగా గెలిచి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఎక్కడ అభివృద్ధి జరిగిందో చెప్పాలని అన్నారు. మీరు చెప్పిన అబద్దం ముచ్చట్లు ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ పాపని సురేష్ గౌడ్, భూంపల్లి గ్రామ అధ్యక్షులు అంతం శ్రీనివాస్, ఉపసర్పంచ్ వడ్ల ప్రభాకర్, నందాల కిషన్, కుమార్ పర్స స్వామి, ఎరుమని స్వామి, నర్సింలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత



**నవతెలంగాణ-మర్కుక్**

మండల కేంద్రమైన మర్కుక్ గ్రామానికి చెందిన కుమ్మరి రాజు అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. ఆదివారం రైతు బంధు సమితి మర్కుక్ మండలాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి 75 కిలోల బియ్యం ఇవ్వగా, మర్కుక్ గ్రామ కో ఆప్షన్ సభ్యులు సుర్వీ బాలనర్సయ్య బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.